File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

స్థాపితం 1926

The Largest Circulated Telugu Daily from the Capital

రిజిష్టర్డు నెం. 92

గోలకొండ పత్రిక

100260

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
8 నెలలకు	,, 7-00
విడికాపీ	7 నయాపైసలు
ఆదివారం సంచిక	10 ,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

సంపుటి 17 సంచిక 146 • హైదరాబాదు 2—6—1964 మంగళవారం • 4 పేజీలు 7 నయాపైసలు

ప్రేలుడువల్ల ఒకరి మృతి

హైదరాబాద్, జూన్ 1

జూకీవాడ సమీపంలోని రామేశ్వరం గ్రామంలో రంగాల సత్యనారాయణ అనునతను ఏవో ప్రేలుడు పదార్థాలతో పనిచేస్తుండగా అవి ప్రేలి చనిపోయాడు.

ఒక సీసానుండి మరో సీసాలోకి ప్రేలుడు పదార్థాన్ని మారుస్తుండగా ఈ దుర్ఘటన జరిగినదని తెలుస్తున్నది. ఈతను ఈతని తల్లి నల్లమాడిక్యం తీవ్రంగా గాయపడినారు. మరొక స్త్రీకి స్వల్ప మాత్రంగా గాయాలు తగిలినవి. గాయపడినవారంతా ఆస్పత్రిలో చేర్చబడగా సత్యనారాయణ మరణించాడు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనాయకత్వం

శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి ఏకగ్రీవ ఎన్నిక తథ్యం

శ్రీనందా లాల్ బహద్దర్ పేరును ప్రతిపాదించగా మురార్జీబలపరచే సూచన

న్యూఢిల్లీ, జూన్ 1

భారత ప్రధానిగా లాల్‌బహద్దర్ శాస్త్రి ఈనెల 9 న ప్రమాణ స్వీకారం చేస్తారు.

పార్లమెంటులోని కాంగ్రెస్ పార్టీ నాయకునిగా శ్రీలాల్ బహద్దర్ శాస్త్రిని ఎన్నుకొనుటకు కాంగ్రెస్ ఎం. పి. లు సుముఖత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ నేడు మురార్జీ దేశాయికి ఈ విషయాన్ని తెలిపారు. మురార్జీ దేశాయిఇంటికి కామరాజ్ మద్రాస్ ముఖ్యమంత్రి భక్తవత్సలాన్ని వెంట నిడుకొని వెళ్ళి ఈ సమాచారాన్ని చెప్పారు.

ప్రధాని శ్రీనందా రేపు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్టీనాయకత్వానికి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి పేరును ప్రతిపాదిస్తారు. శ్రీ మురార్జీ దేశాయి శాస్త్రి పేరును బలపరుస్తారు.

కామరాజ్ శ్రీ శాస్త్రికి కూడా ఈ విషయాన్ని తెలిపారు. శ్రీ శాస్త్రి గూడా దేశాయిని కలిశారు. కామరాజ్ మురార్జీతో 15 నిముషాలు మాట్లాడారు. శ్రీ శాస్త్రి అరగంటకు పైగా మురార్జీతో ఉన్నారు. శ్రీ శాస్త్రిని పత్రికాప్రతినిధులు కలవగా తాము దేశాయితో జరిపిన చర్చల వైనాన్ని తెలుపనిరాకరించారు. శ్రీ దేశాయిని పత్రికా ప్రతినిధులు కలువగా తాము సంతోషంగా ఉన్నామన్నారు. అన్ని పరిస్థితులలోను సంతోషంగా ఉంటామని ఇది మన జీవితతత్వమని అన్నారు.

కాంగ్రెస్ హైకమాండ్ వర్గాల ద్వారా మరియు లాబీలో ప్రచారమవుతున్న వార్తలనుబట్టి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అత్యధికంగా ఎన్నికగలరని వీరు ఏకగ్రీవంగా యెన్నుకోబడటం తథ్యమని రూఢి అయింది.

కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ పార్టీ నాయకుని యెన్నికలో ఏకాభిప్రాయ సాధనకు తమ కృషిని కొనసాగిస్తూనే ఉన్నారు. నేటి ఉదయము నుండి కాంగ్రెస్ ఎం.పి.లను రాష్ట్రాల ముఖ్యమంత్రులను కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకులను కలుస్తూనే ఉన్నారు. ఈరాత్రికల్లా కామరాజ్ సంప్రదింపులు పూర్తి అవుతాయి. వర్కింగ్ కమిటీ సభ్యులను మంత్రిమండలి సీనియర్ సభ్యులను కలుసుకుంటారు.

కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ ఇచ్చిన సలహాను అంతా పాటిస్తామని రేపే ఉదయం 9 గంటలకు జరిగే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ అధ్యక్షత వహిస్తారు. వారు సభకు తాము నాయకత్వ ఎన్నికను గూర్చి సభ్యులనుండి గ్రహించిన అభిప్రాయాన్ని తెలుపుతారు. రేపటి సమావేశం కేవలం లాంఛనముగానే జరుగుతుంది. కొత్త నాయకుడుగా లాల్ బహద్దర్ శాస్త్రి ఎన్నిక తథ్యం.

ప్రస్తుత తాత్కాలికంగా ప్రధాని త్వాన్ని నిర్వహిస్తున్న గుల్జారీలాల్ నందా పార్టీ నాయకుని ఎన్నిక తర్వాత రాష్ట్రపతిని కలిసి తమ పార్టీ ఎవరిని నాయకునిగా ఎన్నుకున్నదీ తెలుపుతారు. ప్రస్తుత సభావేదికలు పూర్తి అయిన తర్వాత కొత్త ప్రధాని ప్రమాణ స్వీకారం జరుగవచ్చు. నేడు కాంగ్రెసు అధ్యక్షుని కలిసిన కాంగ్రెస్ ఎం. పి. లలో శ్రీ వై. బి. చ్యవన్ వీరేన్ మిశ్ర యు. ఎన్. ఢేబర్ ఎం. సి. చాగ్లా సి. సుబ్రహ్మణ్యం, ఎ. పి. అలగేశన్, ఎం. భక్తవత్సలం, కె. డి. మాలవీయ, మిస్ మణిబెన్ పటేల్, ఖండూభాయ్ దేశాయి ఉన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 1

నెహ్రూ నిర్యాణం తర్వాత భారతదేశంలో అధికారంలోకి వస్తున్న నూతన నాయకత్వం ఇండియా-పాకిస్థాన్ సంబంధాలనుగూర్చి సరికొత్తగా ఆలోచించాలని భారత ప్రజలకు తాము ఈ సందర్భముగా స్నేహసౌహార్దాలను అందజేస్తున్నామని పాకిస్థాన్ ప్రసిడెంటు అయూబ్‌ఖాన్ నేడు తెలిపారు.

పాకిస్థాన్ ఇండియా-పాకిస్థాన్ సంబంధాలు బాగుపడాలని ఎంతగానో కాంక్షిస్తున్నదని అయూబ్ ఖాన్ పాకిస్థాన్ రేడియో ద్వారా చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

రెండు దేశాలమధ్యగల అపరిష్కృత సమస్యలు వివాదాల పరిష్కారానికి హృదయాలలో మార్పు అవసరమని అయూబ్‌ఖాన్ అన్నారు. ఉభయదేశాలమధ్య స్నేహం సత్సంబంధాలమీదనే భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని ఒకరిపైఒకరు యుద్ధానికి తయారవడంవల్ల ప్రాణనష్టం ధననష్టం మిగహాకలిగే ప్రయోజనం శూన్యమని అన్నారు ఇండియా-పాకిస్థాన్ స్నేహ సంబంధాలకు కాశ్మీర్ ప్రధాన అటంకంగా ఉన్నదన్నారు. కాశ్మీర్ ప్రజలు ఎల్లకాలం వేచి ఉండలేరని సమానత్వ స్థాయిలో ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు వీరు. జవహర్‌లాల్ నెహ్రూ మృతి భారత జాతికి గొప్ప నష్టమని ఈ విషాదంలో పాకిస్థాన్ గూడా పాలుపంచుకుంటున్నదని అయూబ్‌ఖాన్ తెలిపారు.

భారత రక్షణశక్తి

న్యూఢిల్లీ, జూన్ 1

ఆధునిక అయుధాలు యుద్ధ సామగ్రికల ఎనిమిదిరాష్ట్రాల అతల సైన్యాన్ని రానున్న ఐదు సంవత్సరాలలో భారత ప్రభుత్వం నిర్మింపదలుస్తున్నది.

భారత విమాన దళములో 45 స్క్వాడ్రన్‌లు ఏర్పరచబడు తాయి. నౌకా దళం ప్రస్తుత స్థాయిలో ఉంచబడుతుంది.

రక్షణమంత్రి వై. బి. చ్యవన్ నేడు లోకసభలో ఈ సమాచారాన్ని తెలియచేశారు.

తూర్పు పాకిస్థాన్‌నుండి వలస వచ్చిన కాందిశీకులు

న్యూఢిల్లీ, జూన్ 1

ఈ సంవత్సరం జనవరి 1 నుండి మే 25 వరకు తూర్పు పాకిస్తాన్ నుండి వాల్లులతల ఆరువేల 6 వందల 20 మంది మైనార్టీ వర్గాలవారు భారత దేశానికి వలసవచ్చారని నేడు లోకసభలో పునరావాసమంత్రి మహావీర్ త్యాగి తెలిపారు.

వీరిలో క్రైస్తవులు 47900, బౌద్ధులు 20000, హిందువులు 888720.

ఆంధ్ర సారస్వత పరిషత్తు

పరీక్షలకై దరఖాస్తుగడువు తేదీల పొడిగింపు

హైదరాబాద్, జూన్ 1

ఆంధ్రసారస్వత పరిషత్తు జులైలో జరిపే పరీక్షలకుగాను దరఖాస్తులు పంపవలసిన గడువుతేదీ లేటు ఫీజు లేకుండా జూన్ 15 వరకు లేటుఫీజుతో జూన్ 25 వరకు పొడిగించబడింది.

ఫిబ్రవరి నెలలో ఇనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 1

భారతీయ గనుల శాఖాలయం అందించిన సమాచారాన్నిబట్టి 1964 ఫిబ్రవరిలో గోవాతో గూడా కలిపి ఈ దేశంలో 1,799,000 టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి అయినట్లు తెలుస్తున్నది. దీంతోగూడా కలిపి 1964 జనవరి, ఫిబ్రవరి మాసాలలో మొత్తం 8,715,000 టన్నులు ఇనుప ఖనిజం ఉత్పత్తి అయింది. క్రిందటేడు యిదే కాలంలో ఉత్పత్తి అయిన దానికంటే ఇది 2 శాతం తక్కువ.

అన్ని రాష్ట్రాలలోకి గోవాలో ఉత్పత్తి అధికంగావుంది. గోవాలో 551,000 టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి అయింది. ఒరిస్సా ద్వితీయ స్థానాన్ని అలంకరిస్తుంది. ఈ రాష్ట్రములో 440,000 టన్నులు ఉత్పత్తి అయింది. బీహారులో 294,000 టన్నులు, మధ్యప్రదేశ్‌లో 265,000 టన్నులు, మైసూర్‌లో 198,000 టన్నులు ఇనుప ఖనిజం ఉత్పత్తి అయింది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఈ మూడు రాష్ట్రాల లోనూ కలిపి మొత్తము 56,000 టన్నులు ఉత్పత్తి అయింది.

ప్రధాని నందాతో శ్రీ కరణ్‌సింగ్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 1

జమ్మూ కాశ్మీర్ సర్దారి రియాసత్ డాక్టర్ కరణ్‌సింగ్ ప్రధాని జి. ఎల్. నందాను నేడు కలిశారు. అస్సాం మంత్రి శ్రీ. పి. త్రిపాఠీగూడా శ్రీ నందాను కలిశారు.

కమ్యూనిస్టుపార్టీ వామపక్షం తయారుచేసిన జాతీయ వ్యతిరేక సారస్వతం

రాజ్యసభలో శ్రీ హాఫీ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 1

భారత కమ్యూనిస్టుపార్టీలోని ఒక ముఠావారు తయారుచేసి పంపిణీ చేసిన జాతీయ వ్యతిరేక సారస్వతం బాపతు అనేక డాక్యుమెంట్లు భారత ప్రభుత్వ దృష్టికి వచ్చాయని ఈవేళ రాజ్యసభలో హోంవ్యవహారాలశాఖ మంత్రి శ్రీ సైఫుద్దీన్ హాఫీ ప్రశ్నోత్తరాల సమయానంతరం తెలియచేశారు.

కమ్యూనిస్టుపార్టీ వామపక్షము వారి కార్యక్రమాలనుగురించి సారస్వతాన్ని గురించి ప్రభుత్వానికి అధికారులు దొరికాయాఅని శ్రీ ఎ.డి. మణి ప్రశ్నించగా శ్రీ హాఫీ సైఫుద్దీన్ జవాబిచ్చారు.

సైనాప్రధాని శ్రీ ఎన్ లై ఒక భారత కమ్యూనిస్టు ముఖ్యునికి ఒక సందేశం పంపినట్లు అందుకు సంబంధించిన విశేషాలు ఒక ఇటలీ వార్తాపత్రికలో ప్రచురించబడినవిషయం ప్రభుత్వానికి తెలుసాఅని మరొకసభ్యుడు ప్రశ్నించగా శ్రీ హాఫీ "తెలుసు" అని జవాబిచ్చారు.

రాజ్యాంగపు 19 వ సవరణ బిల్లు

న్యూఢిల్లీ, జూన్ 1

రాజ్యాంగపు 19 వ సవరణ బిల్లుకు లోకసభ నేడు సాధారణ ఆమోదాన్ని తెలిపింది. ఈబిల్లుకు అనుకూలముగా 281 ఓట్లు వ్యతిరేకంగా 30 ఓట్లు వచ్చాయి.

ఈబిల్లును సర్క్యులేట్ చేయాలన్న ప్రతిపాదన తొలుత వీగిపోయింది.

రాజ్యసభ సమావేశం ఒకరోజుపొడిగింపు

న్యూఢిల్లీ, జూన్ 1

రాజ్యసభ సమావేశం మరొకరోజు అనగా జూన్ 6వ తేదీవరకూ జరుగుతుంది. లోకసభ సమావేశం జూన్ 5వ తేదీన ముగుస్తుంది. జూన్ 4వ తేదీన రాజ్యాంగ 19వ సవరణబిల్లు రాజ్యసభ పరిశీలనకు పంపబడుతుంది.

రేపే బి.ఏ. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 1

1964 మార్చిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన బి. ఏ. (పార్టు 1,2) పరీక్షా ఫలితాలు జూన్ 8 బుధవారంనాటి పత్రికలో ప్రకటింపబడుతాయి.

హెచ్.ఎస్.సి. ఫలితాలు

1964 మార్చి-ఏప్రిల్‌లో జరిగిన హెచ్.ఎస్.సి పరీక్షా (తెలంగాణా ప్రాంతము) ఫలితాలుజూన్ 4నాటి పత్రికలలో ప్రకటింపబడుతాయి.

కార్పొరేషన్ ఎన్నికల రంగంలో 279 మంది అభ్యర్థులు

79 మంది నామినేషన్ల ఉపసంహరణ

హైదరాబాదు, జూన్ 1

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 94 స్థానాలకు జరిగే ఎన్నికలలో ఇప్పుడు రంగంలో 279మంది నిలబడినారు నేడు 79 మంది తమ నామినేషన్ల ఉపసంహరించుకున్నారు

జూన్ 28న 29 స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరుగుతవి ఎందుకనగా కాంగ్రెస్ ఈవరకే కార్పొరేషన్ యొక్క నాల్గు స్థానాలను పోటీలేకుండా గెలిచింది. ఈనల్గురు కొండల్ రెడ్డి. వై. వెంకయ్య మహ్మద్ ఇస్హాక్ ఆజంబార్, సిరయ్య ముజ్లిస్ ఇత్తెహాదుల్, ముసల్మాన్ కార్పొరేషన్ యొక్క 84 స్థానాలకు పోటీ చేస్తున్నది. 14 స్థానాలలో పోటీ ఇద్దరేసి అభ్యర్థుల మధ్య జరుగుతున్నది.

కార్పొరేషన్:

శ్రీమతి కుముద్ నాయక్ యెన్నిక కావడానికి కార్యకర్తల యత్నాలు

హైదరాబాద్, జూన్ 1

సుల్‌బాగ్ మున్సిపల్ నియోజకవర్గానికి చెందిన కొందరు కాంగ్రెసు కార్యకర్తలు నిన్న యిక్కడ సమావేశమై, మున్సిపల్ కార్పొరేషన్‌కు కాంగ్రెసు అభ్యర్థిని మరియు ప్రముఖ సంఘ సేవకురాలు, గుజరాతి ప్రగతి సమితి కార్యదర్శిని అయిన శ్రీ మతి కుముద్ వి నాయక్ యెన్నిక అయ్యే విధానాలను చర్చించారు.

ఈ సమావేశానికి నగర కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ, వ డిట్ నరేంద్రజీ, మాజీ డిప్యూటి మేయరు శ్రీ జయాచారి కూడా హాజరయినారు.

కాంగ్రెసు సంస్థను మరింతగా పటిష్ఠం చేసే బాధ్యత నెహ్రూ మరణానంతరం ప్రజలపై మరింతగాపడినదనీ, కార్యశాయతమైన ప్రైవేటు సంస్థలకు - మున్సిపల్ కార్పొరేషన్ వంటివి - ఉత్సాహవంతులయిన, విద్యావంతులయిన కార్యకర్తలను ఆకర్షించడం ద్వారా అభివృద్ధిచేయగలరని పండిట్ నరేంద్రజీ కార్యకర్తలకు చెప్పారు. కాంగ్రెసు అభ్యర్థులందరూ గెలిచే విధముగా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆయన అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థుల విజయంకోసం కార్యకర్తలు బాగా కృషి చేయాలని శ్రీ జయాచారి ఉద్బోధించారు

డాంగే ధోరణి పార్టీ ఐక్యతా సాధనకు దోహదపడదని భిన్నవాదుల వాదన

న్యూఢిల్లీ, జూన్ 1

ఐక్యతా సాధనకై శ్రీ డాంగే చేసిన విజ్ఞప్తిపట్ల భారత కమ్యూనిస్టు పార్టీ వామపక్షమరియు సమర నాయకులు హర్షాన్ని తెలియచేస్తూ శ్రీ డాంగేకు జాబులు పేజీల సమాధానాన్ని పంపించారు.

"ఐక్యతా సమస్య పరిష్కారానికై మీరు ప్రతిపాదించిన పద్ధతి పరిష్కారానికి దోహదంచేయదని తెలుపడానికి విచారిస్తున్నామని వారు ఆ సమాధానములో పేర్కొన్నారు.

పార్టీ ఐక్యతకు ముప్పు కలిగించడానికి దక్షిణ పక్షమువారు పూనుకుంటున్నందుకు వారు విమర్శించారు. తాము తెలియజేసే కొన్ని ప్రతిపాదనలు ఆమోదిస్తేనే ఐక్యతా సాధన జరుగ గలదని వారు పేర్కొన్నారు.

ఆ సమాధానంలో ఇలా పేర్కొన్నారు: "మీరు, మీ అనుచరులలో కొందరు అవలంబించిన విధానాలూ, అడుగుజాడల్లవల్లనే పార్టీ ఐక్యతకు ప్రమాదము ఏర్పడ్డది. ఈ విధానాలనూ, అడుగుజాడలను మీరు తొలగించుకోనిచో పార్టీ ఐక్యత ఎలా పునరుద్ధరించబడుతుందో అనూహ్యమైన విషయము. మీరు వ్రాసిన లేఖలో మీరు మమ్ములను ఆక్షేపిస్తున్నట్టున్నారు."

తమ నాలుగురోజుల సమావేశాన్ని పరిసమాప్తం చేసుకున్న భిన్నవాదులు జులై మొదటి వారములో విజయవాడలో తమ అనుయాయుల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించుకున్నారు.

వచ్చేనెల జాతీయ కౌన్సిల్ సమావేశంగైకొనే నిర్ణయాలను పురస్కరించుకొని భిన్నవాదుల భవిష్యత్ కార్యక్రమము గురించి విజయవాడ సమావేశము చర్చిస్తుంది. అప్పటికల్లా ఐక్యత సాధ్యపడదని చిన్నో పోటీపార్టీ ఏర్పాటుచేసే విషయాన్ని కూడా ఈ సమావేశము పరిశీలిస్తుంది.

శ్రీ నంబూద్రిపాద్, శ్రీ జ్యోతిబాసు జారీచేసిన నోటుదృష్ట్యా ముసాయిదా కార్యక్రమాన్ని గూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

పార్టీలో మెజార్టీస్థానంలో ఉన్నది భిన్నవాదులేనని ఈ సమాధానం తీరునుబట్టి పేర్కొనబడుతున్నది.

ఈ సమావేశానికి పుచ్చలపల్లిసుందరయ్య, బసవపున్నయ్య, నంబూద్రిపాద్ ఎ. కె. గోపాలన్, ప్రమోద్ దాస్‌గుప్తా, జ్యోతిబాసు, కోనారు, పి. రామ్మూర్తి, తదితరులు హాజరైనారు.

కార్పొరేషన్ పంచాయత్ ఎన్నికల తీరుతెన్నులు

పలుచోట్ల ఘర్షణలు, దెబ్బలాటలు

హైదరాబాద్, జూన్ 1

కర్నూలు జిల్లా బంగారుపల్లిలో పంచాయత్ ఎన్నికల సందర్భంగా పోరాడుకుంటున్న రెండు వర్గాల చెదరగొట్టడానికి పోలీసులు నిన్న కాల్పులు జరిపారు.

పోలింగ్ బూత్‌లవద్ద రాళ్లు విసరడంవల్ల ముగ్గురు పోలీసులకు గాయాలు తగిలాయి. పోలీసులు ఘర్షణపడే వర్గాల చెదరగొట్టడానికి మొత్తం ఐదు రౌండ్లు కాల్చారు. ఈ కాల్పులవల్ల ఎవరూ మరణించలేదు. పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

ఓట్ల లెక్కింపు నిలుపుదల

కర్నూలుజిల్లా చింతలపల్లి పంచాయత్‌లో మే 30వ తేదీన ప్రిసైడింగ్ ఆఫీసర్ ఒక ఓటు చెల్లదని కొట్టివేయడంపై ఇద్దరు అభ్యర్థులమధ్య వివాదం రేగి పోలియిన ఓట్ల లెక్కింపు ఆగిపోయినది. బ్యాలెట్ పెట్టెలన్నీ సమితి ఆఫీసుకు పంపబడినవి. అచ్చట ఓట్ల లెక్కింపు జరుగుతుంది

సబ్ ఇన్‌స్పెక్టర్ పై అత్యాచారం

కర్నూలుజిల్లా ఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్‌పై మే 30వ తేదీన పంచాయత్ ఎన్నికల సందర్భంగా చెంచువాళ్లు దాడి చేసుకున్నటుల తెలుస్తున్నది. చెరుగూడెంలో పంచాయత్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినా ఏమైనా కొట్లాట జరుగుతుందేమోనని పోలీసులు ముందు జాగ్రత్తపడి రక్షణ ఏర్పాట్లనుచేయగా పదిమంది చెంచులు పోలీసులపై బాణాల వదిలారట. బాణం కుచ్చుకొని సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు వెన్నున గాయం అయింది. అతను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నేరస్తులు తప్పించుకొని తిరుగుతున్నారు.

పోలీస్ కాల్పులు

కర్నూలుజిల్లా నీలంపాడు ఉద్రిక్త ప్రజ ఘర్షణకు దిగగా వారిని చెదరగొట్టుటకు పోలీసులు నిన్న కాల్పులు జరిపారు. ఈ కాల్పులవల్ల యెవరూ గాయపడలేదు కాని పోలింగ్ ఆపుచేయబడింది.

నలుగురికి గాయాలు

కృష్ణాజిల్లా బాదరు తాలూకా నీలక్కరులో పంచాయత్ యెన్నికల సందర్భంగా ఈనెల 30వ తేదీన రెండు వర్గాలు ఘర్షణ పడటంలో నలుగురు గాయపడినారు. ఈ పంచాయత్ ప్రస్తుత అధ్యక్షులు దుర్గయ్య అనని పార్టీ యీ ఎన్నికలలో గెల్చారట. కొమ్మసాని సూరయ్య మరో 5గురు దుర్గయ్య వర్గానికి చెందిన నల్లురితో అకారణంగా జగడానికి దిగి కొట్టి గాయపరచారట. దుండగులు పరారి అయినారు.

చాకలివారిపై దాడి

గుంటూరు జిల్లా పెద్ద కూరపాడు పంచాయత్ ఎన్నికలలో చాకలివారు తమ అభ్యర్థిని నిలబెట్టడంపై ఒక రాజకీయ పక్షవారికి కోపమొచ్చి వారు చాకలివారిపై దాడి చేయగా యేడుగురు గాయపడినారు.

ఈ గ్రామ పంచాయత్ యెన్నికలు సాఫీగానే జరిగిపోయాయి. పోలీసులు ఈ సందర్భంగా ఐదుగురిని అరెస్టు చేశారు.

ఒకరిమృతి పదిమందికిగాయాలు

కడపజిల్లా గుండ్లనారిపల్లెలోపంచాయత్ యెన్నికల సందర్భంగా యిరు వర్గాలు ఘర్షణ పడగా ఒకరు చనిపోయారు. పదిమంది గాయపడినారు. ప్రస్తుత అధ్యక్షులు నరసింహారెడ్డివర్గం అతని ప్రత్యర్థి చిన్న వెంకటసుబ్బయ్య గ్రూపు పోలింగ్ స్టేషన్ వద్దనేరాళ్ళతో కొట్టుకున్నారు. చిన్న వెంకటసుబ్బయ్య మరియు నర్సింహారెడ్డి యొక్క ఇద్దరు మనుష్యులుగాయపడినారు. పోలీసులు జోక్యం కలుగచేసుకొని పరిస్థితుల అదుపుచేశారు పోలింగ్ ఆగిపోయింది.

కయ్యూర్ పంచాయత్ ఎన్నికలు

నెల్లూరు జిల్లా కయ్యూరు పంచాయత్ ఎన్నికలు ఇరువర్గాల ఘర్షణతో సరిగా జరుగలేదు. కుమార రాజా మరియు వి. వెంకటస్వామిరెడ్డివర్గాలు రాళ్ళతో ఒకరినొకరు కొట్టుకున్నారట.

కేంద్రోద్యోగులపై నిషేధం

పట్టాలులేనిదే హోమ్యోపతీ, ఆయుర్వేదం ప్రాక్టీసు చేయరాదని

న్యూఢిల్లీ, జూన్ 1

గుర్తింపబడిన సంస్థలనుండి అర్హతకు తెందిన పట్టాలులేనిదే హోమ్యోపతిని గాని ఆయుర్వేదాన్ని గాని ప్రాక్టీసుచేయరాదని భారతప్రభుత్వం తమ ఉద్యోగుల నాదేశిస్తూ ఉత్తర్వు జారీచేసింది.

నేడు సమాచారాన్ని డిప్యూటి హోంమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా రాజ్యసభలో వెల్లడించారు.

దేశంలో హోటళ్ళ పరిశ్రమ

విదేశీ సహాయం తీసుకోడం పట్ల ప్రభుత్వ సుముఖ వైఖరి

న్యూఢిల్లీ, జూన్ 1

విదేశీ పర్యటకులను ఆకర్షించడానికి అనుగుణంగా భారతీయ హోటల్ పరిశ్రమలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించుకుందని నేడు రాజ్యసభలో రవాణా శాఖా మంత్రి శ్రీ రాజ్‌బహద్దర్ తెలియచేశారు. అయితే ఈ హోటళ్ళు భారతీయ నిర్వహణలోను యాజమాన్యంలోను ఉండగలవన్నారు.

విదేశీ సహాయంతో హోటల్ పరిశ్రమను అభివృద్ధిపరిస్తే స్థాయి పెరుగగలదనీ ఈ సందర్భంగా కొన్ని సంస్థలతో ప్రయివేటు పద్ధతుల సంప్రదింపులు సాగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని ఆయన అన్నారు.

1968 ఆఖరులోగా 5500 గదుల నిర్మాణం జరుగాలని అందులో 25 కోట్ల వ్యయం అంచనా వేయబడిందనీ కూడా శ్రీ రాజబహద్దర్ తెలిపారు

హౌసింగ్ బోర్డు చైర్‌మన్

హైదరాబాద్, జూన్ 1

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు చైర్‌మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డు చీఫ్ ఇంజినీర్ జె. సి. పార్థీ కర్‌ను నేటినుండి నియమించింది.

కీ॥ శే॥ శ్రీ నెహ్రూ మృతిపట్ల సంతాపం

సాహిత్య అకాడమీ కార్య నిర్వాహక మండలిచే

న్యూఢిల్లీ, జూన్ 1

భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మృతిపట్ల సంతాపం తెలియచేసేందుకు సాహిత్య అకాడమీ కార్య నిర్వాహక మండలి ఇక్కడ భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ అధ్యక్షత క్రింద సమావేశం అయ్యింది. శ్రీ నెహ్రూ మృతిపట్ల తమ గాఢ సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానం ఆమోదించిన పిమ్మట సభ్యులు ఒక నిముషం మౌనం వహించారు. అటు తర్వాత సమావేశం వాయిదా పడింది.

సమావేశం అనంతరం ఈ సమావేశానికి హాజరైన కొందరు సభ్యులు డా॥ తెలవాడ గోపాలరెడ్డి, శ్రీ వార్ల వెంకటేశ్వరరావు ప్రొఫెసర్ అలీ అహమ్మద్ సురూర్ ప్రభృతులు సాహిత్య అకాడమీ కార్యదర్శితో పాటు శాంతిఘాట్ సందర్శించి సాహిత్య అకాడమీ అధ్యక్షులైన కీ॥ శే॥ శ్రీ నెహ్రూ సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచడం జరిగింది.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో

భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మృతిపట్ల సంతాపం తెలియచేసేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో శాఖాలు ఆఫీసర్లు సిబ్బంది యిక్కడ సమావేశమై శ్రీ నెహ్రూ మృతిపట్ల తమ గాఢ సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానం ఆమోదించారు. తదనంతరం కీ॥ శే॥ శ్రీ నెహ్రూ స్మృత్యర్థం రెండు నిముషాలపాటు సభ్యులు మౌనం వహించారు.

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యం

చండిగఢ్, జూన్ 1

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్య పరిస్థితిలో మార్పేమీలేదు. అదేవిధముగా అస్వస్థత స్థితిలో ఉన్నారు. ఆరోగ్యములో క్రమంగా అభివృద్ధి కాన్పిస్తున్నది.

నెహ్రూ పేర డెహ్రాడూన్‌లో వైద్యకళాశాల

డెహ్రాడూన్, జూన్ 1

డెహ్రాడూన్‌లో జవహర్‌లాల్ నెహ్రూ పేర వైద్యకళాశాల ఒకటి స్థాపించబడుతుంది.

ఈ ప్రతిపాదనను యు. పి. విద్యుచ్ఛక్తి ఉపమంత్రి ఎస్. పి. శర్మ, బి. శరణ్ ఎం ఎల్. ఎ. బహద్దుర్ సింగ్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు జె. ఎస్, కాటియా జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి చర్చించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి వీరు పంపుతారు.

వనపర్తి సమితి అధ్యక్షత

శ్రీ యం. జగన్నాథరెడ్డినే విజయలక్ష్మి వరిస్తుందా?

గోలకొండపత్రిక ప్రత్యేక విలేఖరి

వనపర్తి, మే 31

వనపర్తి సమితి అధ్యక్షతకు పోటీ చేయాలనుకున్న శ్రీ యం. జగన్నాథరెడ్డి [ప్రస్తుతసమితి అధ్యక్షుడు] మిరాశీపల్లి గ్రామసర్పంచ్‌గా ఏకగ్రీవంగా యెన్నుకోబడుట తథ్యమని రూఢిఅయినది.

శ్రీ జగన్నాథరెడ్డి మళ్ళీ అధ్యక్షతకు సిద్ధమైతే పోటీచేస్తానని ప్రకటిస్తున్న శ్రీ యం.జయరాములు (ప్రస్తుతము సమితి ఉపాధ్యక్షుడు)కు స్వగ్రామమైన గుమ్మడంలో తీవ్రమైన పోటీవున్నది.

శ్రీ జయరాములు నెగ్గినా శ్రీ జగన్నాథరెడ్డికి కొంత మెజార్టీ ఉంటుంది. గనుక వారేయెన్నుకోబడుట తథ్యమని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

ఈ యిద్దరూ రంగం నుండి నిష్క్రమించిన పక్షంలో సమితి అధ్యక్షత ఎన్నిక ఏకగ్రీవంగాజరిగే అవకాశాలు ఉన్నవి. శ్రీ జయరాములు శ్రీ జగన్నాథరెడ్డితో పోటీకి తట్టుకొనలేడను అనుమానం లేకపోలేదు. అందువల్ల పోటీ నుండి జయరాములు విరమించుకొని అడ్డాకుల బుచ్చారెడ్డి (రాంచంద్రారెడ్డి)ని బలపరచవచ్చునని పలువురి భావన. పరిస్థితులు అలా పరిణమిస్తే పరిణమించవచ్చు.

తుది క్షణంలో రాగల యీమార్పు వల్ల శ్రీ జగన్నాథరెడ్డి విరమించుకొనుట కల్ల. శ్రీ జగన్నాథరెడ్డికి శ్రీ రాజాపేట వెంకటరెడ్డి, శ్రీ వి. రామచంద్రారెడ్డి పూర్తిగా సహకరిస్తే తప్పక విజయలక్ష్మి వరిస్తుందనటలో సందేహము లేదు. ఇంతవరకు పరిస్థితులు అస్తవ్యస్తంగానే వున్నవి. మే 31లో యీ సమస్య దాదాపు పరిష్కారమయ్యే సూచనలున్నవి.

—....

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆనరబుల్ కె. బ్రహ్మానందరెడ్డిగారి అభిప్రాయము

మొదటి సారి డా॥ లుఖ్మాన్ షోరూం "జనతా ఆప్టిష్యన్" నిజాంపాహిరోడ్‌కు పోయి ఒక కంటి జోడు చేయించుకొను అవసరము కలిగినది. వీరి పనితనము షోరూం యొక్క అమరిక అందము నన్ను ముగ్ధుని చేసినది డాక్టర్ లుఖ్మాన్ గారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నేత్ర పరీక్షకు సగము ఫీసు, అద్దములకు కన్సెషన్ రేటుపై యిత్తురని తెలిసి చాల సంతసించితి. డాక్టర్ గారు బహుపురాతనవంశ పారంపర్య నేత్రపరీక్షా నిపుణులకుటుంబీకుడు వీరి వ్యక్తిత్వము తెలుప నవసరము లేదు. వీరి జయమును ఆశిస్తున్నాను.

(సం॥ కే. బ్రహ్మానందరెడ్డి)
మాజీ ఆరోగ్యశాఖా మంత్రి
(ఆంధ్రప్రదేశ్)
ఆనరబుల్

నవాబ్ మెహదీనవాజ్ జంగ్ తన అభిప్రాయంతో డాక్టర్ లుఖ్మాన్‌గారు అతిదయతో నన్ను తన షోరూం "జనతా ఆప్టిష్యన్" ప్రారంభోత్సవమునకు ఆహ్వానించినారు. వీరు తన షోరూంను ఉపాధ్యాయుల, వేద విద్యార్థుల సౌకర్యమునకై తెరచినారు. ఇది లాభకరమైన సాంఘిక సేవ. నేత్రపరీక్షా విద్యలో గల అనుభవము అభినందనీయము నా హృదయ పూర్వకముగా వీరి కోరికలు, ప్రయత్నాలు ఫలవంతమగుటకు కోరుచున్నాను.

(సం॥ మెహదీనవాజ్ జంగ్)

మీయను నేత్రపరీక్షకు, కంటి జోడు ఎన్నుకొనుటకు దేశపు ప్రఖ్యాత నేత్రపరీక్షా నిపుణుని సేవ పొందండి.

చాంద్రకోధి సం॥ వైశాఖ బ॥ సప్తమి
తె 4-35 ధనిష్ఠ సా 4 34
రా వ 12-9 తు; 1-48 వరకు
శాలివాహన శకము: 12-8-1886,
2-6-1964 మంగళ వారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

2 జూన్ 1964
మంగళ వారము

కమ్యూనిస్టు చైనాలో ఆర్థిక సంక్షోభం

పెకింగ్ పరిపాలకులు చైనా గోడను దాటి తమ అంతరంగిక విషయాలు బయటికి పొక్కకుండా యెంత ప్రయత్నము చేసినప్పటికిని కమ్యూనిస్టు చైనాలోని అసలు సంగతులు యెప్పటికప్పుడు బయటి ప్రపంచానికి తెలుస్తూనే ఉన్నవి. కమ్యూనిస్టు చైనాలో రోజు రోజుకు విషమించి పోతున్న ఆర్థిక సంక్షోభాన్ని గురించి అనేక వార్తలు అందుతున్నవి. ఇటీవల ఇంటర్నేషనల్ ప్రెస్ ఏజన్సీ అనే వార్తాసంస్థ కమ్యూనిస్టు చైనాలోని ఆర్థిక సంక్షోభాన్ని గురించి నిదర్శనాలతో సహా కొన్ని వివరాలు ప్రకటించినది. కమ్యూనిస్టు చైనాలోని ఆర్థిక సంక్షోభాన్ని గురించి ఇంటర్నేషనల్ ప్రెస్ ఏజన్సీ వెల్లడిచేసిన యీ వివరాలు జాగ్రత్తగా గమనించదగినవి.

ఈ అంతర్జాతీయ వార్తా సంస్థకు అందిన వివరాల ప్రకారము కమ్యూనిస్టు చైనాలోని ఆర్థిక సంక్షోభము చాల తీవ్రమైన స్వరూపాన్ని ధరించినదని తెలియుచున్నది; యీ సంక్షోభము కారణముగా కమ్యూనిస్టు చైనాలోని పెద్ద పెద్ద పరిశ్రమాగారాలు మూసిపెట్టవలసిన స్థితికి వచ్చినట్లు ఇంటర్నేషనల్ ప్రెస్ ఏజన్సీకి అందిన సమాచారము వలన స్పష్టమగుచున్నది. పరిశ్రమాగారాలను మూసిపెట్టవలసిన పరిస్థితి యేగాక ఆర్థికముగా యేర్పడిన తీవ్రమైన చిక్కుల ఫలితముగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని పెద్ద పెద్ద పథకాలకు, భారీ ప్రాజెక్టులకుగూడ తిలోదకాలను యిచ్చుకొనవలసి వచ్చినదట. గడచిన కొద్ది మాసాలకాలము లోనే వేలాది కార్మికులను పరిశ్రమాగారాల నుండి తరిమివేసినట్లు విశ్వసనీయమైన సమాచారము మనకు అందుచున్నది; ఒక్క కాంటన్ ఇనుము మరియు ఉక్కు కర్మాగారమునుండే గడచిన రెండు సంవత్సరాల కాలములో నాలుగింట మూడు వంతుల మంది "కార్మికులు" నిరుద్యోగులుగా రోడ్లమీదికి యెక్కినట్లు ఇంటర్నేషనల్ ప్రెస్ ఏజన్సీ సమాచారము తెలుపుచున్నది; అంతేగాక సుంగోలియాలోని ఒక ఉక్కు కర్మాగారము దాదాపుగా మూతపడిపోయినదట; హార్బిన్‌లో గడచిన రెండు సంవత్సరాలయందు యేడువేల మంది పొగాకు కార్మికులు జీవనభృతిని కోలుపోయి కడుపులను చేతబట్టుకొని కామరేడుల దుష్కృత్యాల వాతపడినారట. కమ్యూనిస్టు చైనాలోని ఆర్థిక సంక్షోభానికి, కమ్యూనిస్టు కార్మిక నియంతల అమానుష కృత్యాలకు నిదర్శనముగా యిటువంటి సంఘటనలను యెన్నింటినైనా ఉదహరించవచ్చును.

కమ్యూనిస్టు చైనా తన "విజయాలను" గురించి యెంత ప్రచారము చేసుకొన్నప్పటికిని వాస్తవము మాత్రము దాగడము లేదు; గడచిన పదునాలుగు సంవత్సరాల కమ్యూనిస్టు పాలనలో చైనాలోని పారిశ్రామిక ఉత్పత్తి నూటికి ముప్పది నుండి అరువది వంతుల వరకు తగ్గిపోయినది. రష్యా సాంకేతిక నిపుణులు వెనుకకు వెళ్ళిపోవడము వలన, రష్యా తన ఆర్థిక సాంకేతిక సహాయాన్ని ఆపివేయడము వలన కమ్యూనిస్టు చైనా పారిశ్రామిక వ్యవస్థ కుప్ప కూలిపోయినట్లు కూలిపోయినది. పారిశ్రామిక వ్యవస్థ కంటె మరింత ఘోరముగా చైనా వ్యవసాయ వ్యవస్థ క్షీణించి పోవుచున్నది; యిటీవలి సంవత్సరాలలో యెన్నడు గూడ చైనాలో వ్యవసాయము సంతృప్తికరముగా లేదు. తత్ఫలితముగా విలువయిన విదేశీ మారక ద్రవ్యాన్ని కోట్లలో విదేశాలనుండి ప్రత్యేకించి కెనడా నుండి గోధుమలు తెప్పించుకొనడానికి ఖర్చుచేయవలసి వచ్చుచున్నది. ఇంత చేసినప్పటికిని యింకను కమ్యూనిస్టు చైనాలోని లక్షలాది ప్రజలు తిండిలేక మలమల మాడిపోవుచున్నారు; కమ్యూనిస్టు చైనాలో, కార్మిక నియంతృత్వములో, జరుగుచున్న యీ విపరీతారకు మన దేశములోని పెకింగ్ భక్తులు విచిత్రమైన నిర్వచనాలు యివ్వగలరన్నది సందేహాస్పదము కాని విషయము.

—

మదనపల్లి మున్సిపల్ ఎన్నికలు

28 సీట్లలో కాంగ్రెసుకు 16 లభ్యం

మదనపల్లె, జూన్ 1

మదనపల్లెలో ప్రథమముగా మున్సిపల్ ఎన్నికలు ఎక్కువ పోటీలతో మే 26వ తేదీన జరిగినవి. మరునాడు ఫలితములు ప్రకటించబడినవి. కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు 16 గురు స్వతంత్రులకు 8 సీట్లు వచ్చినవి వాలుగు రిజర్వుడ్ సీట్లలో రెండు హరిజనులకు రెండు స్త్రీలకు లభించినవి మొత్తంసీట్లు 28.

రాష్ట్రంలో పంచాయతి ఎన్నికలు

తెలంగాణా గ్రామాల నుండి వార్తలు

హైదరాబాద్, జూన్ 1

రాష్ట్రమంతటా పంచాయతి ఎన్నికలు రెండు విడతలుగా ఇప్పటికి జరిగాయి. మరి రెండు విడతల ఎన్నికలతో పంచాయతి ఎన్నికలు ముగుస్తాయి, మాకు తెలంగాణ ప్రాంతంలోని అనేక గ్రామాల నుండి పంచాయతి ఎన్నికల వార్తలు అనుదినం చేరుతున్నాయి. వీలువెంటనే వాటిని ప్రచురిస్తున్నాం—సం॥

పిట్లం

పిట్లం గ్రామపంచాయతి ఎన్నికలలో త్రిముఖపోటీ జరిగి రెండుపక్షాల అభ్యర్థులుఎన్నుకోబడినారు, ఇందులో శ్రీ ఎం. వెంకట రామారెడ్డి పక్షానికి ఆరుస్థానములు శ్రీ జి. రామారెడ్డి పక్షానికి 4 స్థానములు ప్రాప్తించినవి, గెలుపొందిన అభ్యర్థుల పేర్లు ఇవి:

ఎం. వెంకటరామారెడ్డి-సర్పంచు-; కె. లక్ష్మారెడ్డి- ఉపసర్పంచు-; బాపురావు; జి. రామారెడ్డి; కె గంగాధరు; సయ్యద్ యాసిన్; విఠల్ రెడ్డి; సైదులు; పోచయ్య - హరిజన్-; శ్రీమతి సరస్వతిదేవి; శ్రీమతి సాయమ్మ-హరిజన్-,

రామాయంపేట

రామాయంపేట పంచాయతి ఎన్నికలు మే 29న జరిగి ఈ దిగువ వారు నెగ్గినారు:

ఎన్. హన్మంతరావు; తోట శంకరయ్య; బొర్ర భూదయ్య; చకిలము దుబ్బయ్య; పుట్టి నర్సింలు; పుట్టి లాలయ్య; శీలము రాజయ్య; బాపు మల్లయ్య; విఠల్ రావు; బాలాగౌడు; దేవుని దుబ్బయ్య; అయ్యవారి సత్తమ్మ; కొండంగారి బాలమ్మ.

ఆ తర్వాత శ్రీ ఎన్. హన్మంతరావు అధ్యక్షులుగా; శ్రీ తోట శంకరయ్య ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

మర్పల్లికలాన్

హైదరాబాదు జిల్లాలో వికారాబాదు తాలూకా మోమిన్‌పేట్ పంచాయతిసమితిలోని మర్పల్లికలాన్ గ్రామ పంచాయతి సర్పంచ్ ఉపసర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి:

శ్రీఎన్ గుండయ్య సర్పంచ్‌గాను; శ్రీ పి. సంగయ్య ఉపసర్పంచ్‌గాను ఎన్నికైనారు. కె. శ్రీనివాస్‌రెడ్డి; ఇ మల్‌రెడ్డి; మహ్మద్ అబ్బాసలీ; సి. రామన్న; ఇ.సంగయ్య-హరిజన్-; శ్రీమతి కె. లచ్చమ్మ; శ్రీమతి కె. రాజియాబీలు సభ్యులుగా ఎన్నుకోబడినారు.

కర్నకోట

కర్నకోట - తాలూకాంతూరు-గ్రామ పంచాయతి ఎన్నికల్లో ఏకగ్రీవముగా ఇద్దరు హరిజనులు; ఇద్దరు స్త్రీల సభ్యత్వముతో మొత్తము 9మంది సభ్యులు పోటీలేకుండా నామినేషన్‌లు దాఖలు చేసినారు. గత రెండు ఎన్నికల నుండి సర్పంచుగానున్న శ్రీఎం.రాచప్పఈసారి కూడా సర్పంచుగా ఎన్నుకోబడగలరనుకుంటున్నారు

ఎక్మాయి

ఈ ఊరు తాలూకాలోగల ఎక్మాయి గ్రామములో పంచాయతి సభ్యులు పోటీలేకుండా ఎన్నుకోబడినారు

ఎన్నికైనసభ్యులువీరు: నారాయణరెడ్డి; బుగ్గయ్య; ఈరయ్య; సాయిరెడ్డి; శివారెడ్డి; భీమప్ప; సాయన్న; కాశమ్మ; నాగమ్మ

వనపర్తి బ్లాకులో

వనపర్తి బ్లాకు ప్రాంతంలో జూలై 29వ తేదీన మొదటిదశ పంచాయతీ ఎన్నికలు 15 గ్రామపంచాయతులకు జరిగినవి. ఆయా గ్రామ పంచాయతులకు యెన్నుకోబడిన సర్పంచ్, ఉపసర్పంచుల పేర్లు దిగువనీయబడినవి:

యాపర్ల: మూలపీరుపల్లి -స-; నరహరి భీమయ్య -ఉ స-; జానంపేట: కృష్ణారెడ్డి-స-; నాగలింగం- ఉ.స-; నాగరాల: రత్నారెడ్డి-స-; పాపిరెడ్డి -ఉ.స-; సవాయిగూడెం: రెడ్డి వెంకటయ్య -స-; వేణుగోపాల్ రెడ్డి -ఉ.స-; పెద్దగూడెం: దవ్వా నారాయణ-స-; జాజల బాలస్వామి-ఉ స-; రాజాపేట : పాపిరెడ్డి -స-; రాంచంద్రయ్యగౌడు -ఉ స-; కొన్నూరు: రాంరెడ్డి-స-; నారాయణరెడ్డి-ఉ.స-; కన్నెట్ల: భగవంతరెడ్డి -స-; రాములు -ఉ స-; మనిగిల్ల : వెంకటరెడ్డి-స-; గొందిబాల్ రెడ్డి -ఉ.స-; గుడిబండ: వెంకట్ నారాయణరెడ్డి అలియాస్ వెంగల్ రెడ్డి-స-; నారాయణరెడ్డి -ఉ స-; పొన్నకల్లు : జనార్దన్ రెడ్డి -స-; అంబయ్య -ఉ స-; వెలికిచర్ల: లోకిరేవు చిన్నారెడ్డి -స-; నారాయణరెడ్డి-ఉ.స-; మామిడిమాడ: సుదర్శన్ రెడ్డి -స-; కోదండయ్య-ఉ స-; ఉప్పరిపల్లి: వెంకటాచలం-స-; జూజల కిష్టారెడ్డి-ఉ.స-; అజిలాపూరు: నారాయణరెడ్డి -స-; రాంచందర్ రావు -ఉ.స-; పీటలో 7 పంచాయతీ కమిటీలకు సభ్యులు, సర్పంచ్ ఉపసర్పంచ్ ఏకగ్రీవంగా యెన్నుకోబడినారు సర్పంచులలో 6గురు పాతవారు తిరిగి యెన్నుకోబడినారు

కామారెడ్డి సమితి ప్రాంతంలో

కామారెడ్డి పంచాయతి సమితిలో గల 34 పంచాయతీల్లో 28 పంచాయతులందు పోటీలేకుండా ఎన్నికలు అయినవి. 4 పంచాయతీల్లో పోటీలు కలవు. 2 పంచాయతుల ఎన్నికలు అవబడినవి.

పోటీలేకుండా ఎన్నికైన పంచాయతుల వివరములు ఇవి: 1. రెడ్డిపేట, 2. మర్కెల్, 3. పోసానిపేట, 4. గిద్ద, 5. ఉప్పల్ వాయి, 6 మొషినిపూరు, 7. మర్కల్, 8. కల్వరాల్, 9 పద్మజివాడి, 10. భూముపల్లి, 11. సరాశివునగరు, 12. ఎల్లారెడ్డి, 13 వజ్లూ-, 14. బాహ్మాండ్లపల్లి, 15. చెకిర్యాల, 16. శ్యాసంపల్లి, 17. నర్సన్నపల్లి, 18. చిన్నమల్లారెడ్డి, 19. లింగాపూరు, 20. నందివాడ, 21. తాడువాయి, 22. చందపూరు, 23. కిష్టాపుర, 24. ఎర్రపాడు, 25. దేమి. 26. కనుకల్, 27. తిమ్మక్కపల్లి, 28 గూడెం.

పోటీఉన్న పంచాయతీలు 1. కువిర్యాల, 2. రామారెడ్డి, 3. గర్తూరాసుపేట, 4. గర్గుల.

భవానిపేట గ్రామము కోర్టు స్టే ఉత్తరువువల్ల ఎన్నికలు అవబడినవి మొదెగాం గ్రామములో కోరము పూర్తినామినేషనులు దాఖలు కానందున ఎన్నికలు అవబడినవి.

ఈ సమితిలో రెండుగ్రూపులమధ్య తీవ్రమైన పోటీజరుగుచున్నది. ప్రస్తుతము సమితి అధ్యక్షులుగాయున్న శ్రీ కె. రాజారెడ్డి అన్ని గ్రామాలకు తిరిగి చాలమందికు పోటీలేకుండా ఎన్నికలు జరిపించారు.

మోర్తాడ్ సమితిలో

నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ పంచాయతి సమితిలో 82 శాత పంచాయతీలకు పోటీలేకుండా నామినేషనులు దాఖలు చేసినారు. ఈసమితిలో మొత్తం 28 పంచాయతీలు గలవు అందునుండి 23 పంచాయతీలు ఏకగ్రీవముగా ఎన్నికలు జరుపుకొన్నవి. 5పంచాయతీలకు మాత్రం పోటీగలదు

మత్స్య కర్మాగార నౌక

బ్రిమెన్, జూన్ 1

మత్స్యపారిశ్రామికులను ఆకర్షించే తొలి తరహా నౌకను పశ్చిమజర్మనీ ఈ మధ్యనే ప్రవేశపెట్టింది. బ్రిమెన్ హావెన్‌లో నిర్మించిన దీని వాహకశక్తి 1880 రిజిస్టర్డు టన్నులు. పొడవు 80 మీటర్లు. చేపలు నిల్వచేయగల స్థలం 680 ఘనపు మీటర్లు. దీనిలో అనేక రకాలుగా చేపల నిల్వకు అవకాశాలు వున్నాయి. చేపలనుకోసి, చిల్లర విక్రయాలకుఅనువుగా ప్యాకెట్లుకట్టి పర్చాట్లు కూడా దీనిలో వున్నాయి. దీనిపేరు ఎర్రిక్ ఓవెన్‌హాల్, దీనికి జతగా అనేక నౌకలు దీనిలోని సరుకును ఒడ్డుకు చేరుస్తూ వుంటాయి. ఈ పెద్ద కర్మాగార నౌక చాలాకాలం సముద్రంలో వుండగలదు.

(యు.పి.యస్.)

నెహ్రూ చితాభస్మ పాత్రకు భారత క్రీడాకారుల పుష్పాంజలి

న్యూఢిల్లీ, జూన్ 1

నెహ్రూ చితాభస్మం ఉంచిన పాత్రకు పుష్పాంజలి సమర్పించేందుకు భారత ఒలింపిక్ అసోసియేషన్ నుండి అమెచూర్ అత్లెటిక్ ఫెడరేషన్ నుండి పంపబడిన పుష్పగుచ్ఛాలు! "భారత క్రీడాకారుల నుండి ప్రధానక్రీడాకారునికి ఉపహారం" అని చిత్రించబడింది.

ఢిల్లీ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ప్రతాప్ సింగ్ చితాభస్మ పాత్రను నేడు పుష్పగుచ్ఛంతో అలంకరించారు.

1951లో ఢిల్లీలో ప్రథమ ఆసియా క్రీడోత్సవాలను ప్రధాని నెహ్రూ ప్రారంభించారు. ఇంతేకాక ఆయన మంచి హాకీఆటగాడు, ఈత నిపుణుడు, గుర్రపు స్వారీ నిపుణుడు కూడా, ఢిల్లీలో జరిగిన ఏ క్రీడోత్సవానికిగాని ఆయన తీరుబడిచేసుకొని హాజరయ్యేవారు-

సంజీవరెడ్డిని ప్రధాన మంత్రిగా చేయాలని తహిరలీ సూచన

హైదరాబాద్, జూన్ 1

భారత ప్రధానమంత్రి కావడానికి సమర్థుడైన వ్యక్తిగా శ్రీ నీలం సంజీవరెడ్డి పేరును ప్రతిపాదిస్తూ ఇండియన్ మైనారిటీస్ కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ తహిరలీఖాన్ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు ఒక టెలిగ్రామ్ పంపించారు.

ప్రధాన మంత్రిగా శ్రీ సంజీవరెడ్డిని ఎంపికచేస్తే దక్షిణాదివారి అభీష్టాలను తీర్చడమేకాకుండా కాంగ్రెస్ విశాల దృక్పథం సువ్యక్తమవుతుందని ఆ టెలిగ్రామ్‌లో పేర్కొనబడినది. శ్రీ సంజీవరెడ్డి నెహ్రూ విధానాన్ని కొనసాగించగలరని, అన్ని వర్గాలను సమైక్యపర్చగలరని ఆయన పేర్కొన్నారు. ఈ టెలిగ్రాం ప్రతులను భారత రాష్ట్రపతికి, లాల్ బహద్దూర్ శాస్త్రి, జి.ఎల్. నందా, మొరార్జీ దేశాయి, వై.బి. చవాన్, హనుమయాన్‌కబీర్, యమ్. పి. భాగ్లా, శ్రీమతి ఇందిరాగాంధీ, కాసుబ్రహ్మానందరెడ్డి ఆయన పంపించారు.

—....

ముందుతరాలకు నెహ్రూ జీవితం ఒక పవిత్ర పురాణం

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ నీలం అభిభాషణ

పుదుచ్చేరి, జూన్ 1

"ముందు తరంవారు ప్రధాని శ్రీ నెహ్రూ జీవిత చరిత్రను ఒక పవిత్ర పురాణముగా పఠిస్తారు." అని పుదుచ్చేరిలెఫ్టినెంటుగవర్నరు శ్రీఎస్. ఎల్. నీలం నిన్న సాయంత్రం ఒక ప్రార్థనా సమావేశంలో పేర్కొన్నారు నెహ్రూ జీవితం అద్భుతసంఘటనలతో స్ఫూర్తి ప్రదమైనది అని ఆయన అన్నారు.

నెహ్రూ జీవితమంటే భారతదేశ చరిత్ర అన్నమాట. ఏదుర్కోణంలో ఆయన జీవితాన్ని అవలోకించినప్పటికీ దేశసేవ, త్యాగశీలం గోచరిస్తాయి అని శ్రీ నీలం అన్నారు ముందు తరాల ప్రజలు నెహ్రూ జీవితాన్ని కథలుగా చెప్పగలుగుతారు అని ఆయన అన్నారు.

ఈ ప్రార్థనా సమావేశంలో భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లు పఠించబడ్డాయి.

—....

దశాహంనాడు ఆకాశదీపాంజలి

కంచికామకోటి పీఠాధిపతి సూచన

మద్రాస్, జూన్ 1

కంచికామకోటి పీఠాధిపతి పూజ్యజగద్గురు శ్రీ శంకరాచార్య నేడొక ప్రకటనచేస్తూ నెహ్రూ దశాహం సందర్భంగా జూన్ 5వ తేదీన అన్ని దేవాలయాల ధ్వజస్తంభాలపైన, గాలిగోపురాలపైన ఆకాశదీపాలు వెలిగించాల్సిందని కోరారు నెహ్రూ ఆత్మశాంతికై భగవానుడు కరుణించుటకు ఈ ఆకాశదీపాంజలి చిహ్నమన్నారు

—....

అధికార సంతాపసమావేశాలకు పశ్చిమజర్మనీనుండి ఒకమంత్రి హాజరు

బాన్, జూన్ 1

శ్రీ నెహ్రూ అస్తమయంపట్ల సంతాపం వ్యక్తపరిచేందుకు జరిగే అధికార సంతాప సమావేశాల్లో పాల్గొనేందుకు పశ్చిమజర్మనీ ప్రభుత్వము ఒక కాబినెట్ మంత్రిని పంపిస్తుందని ప్రభుత్వ ప్రతినిధులకు తెప్పాడు. నెహ్రూ అంత్యక్రియలకు పశ్చిమజర్మనీ రాయబార మాత్రమే హాజరైనందుకు ప్రతిపక్ష ఫిర్యాదుచేయగా జవాబుగా పై అంశం తెలుపబడింది.

చైనా ధోరణి ఏమీ ప్రోత్సాహకం కాదు

లోకసభలో శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 1

కొలంబో ప్రతిపాదనలు ఆధారముగా సంప్రదింపులు జరిపేవిషయమై పెకింగునుండి వెలువడుతున్న ప్రకటనలు అంతగా ప్రోత్సాహకరంగా లేవని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి నేడు లోకసభలో వెల్లడించారు. కొలంబో ప్రతిపాదనల్ని ఆమోదించడానికి గాని, భారత దేశంతో నేరుగా సంప్రదింపులకు గాని చైనాకు ప్రస్తుత ఇష్టంలేదని ఇటీవలి నప చైనా వార్తా సంస్థ ప్రకటనవల్ల తెలుస్తున్నదని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఆర్. జి. దూబే, మరి ఇరువురు కలిసి ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ తెచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ శ్రీ శాస్త్రి పై విషయం వెల్లడించారు.

ప్రస్తుత్తరాల సమయంలో విదేశాంగశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ ఇండియా- చైనా వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నములో చైనానుండి ఏమీ సూచనలు గాని ప్రతిపాదనలుగాని లేవన్నారు. నెహ్రూ అస్తమయానంతరం చైనా దృక్పథంలో మంచికిగాని మరింత చెడుకుగాని ఏమయినా మార్పుగోచరిస్తున్నదా, ఒకవేళ చైనా దృక్పథం మరింత చెడుకుదారి తీసేట్లుగా ఉంటే ప్రభుత్వం ఎదుర్కొనే సంసిద్ధంగా ఉందా అని శ్రీ హెన్. వి- కామత్ ప్రశ్నించగా శ్రీమతి లక్ష్మీమీనన్ ఇది ఊహావ్యవహారాలకు చెందినప్రశ్న అన్నారు.

మే 1 నుండి కొత్తగా చైనా భారత భూభాగంలోకి ప్రవేశించిన సంఘటనలేమీ లేవని గూడా ఆమె ఒక ప్రశ్నకు జవాబిచ్చింది.

చైనాతో చర్చకుగాను లడాక్ నియంత్రణ ప్రాంతంలోని ఉభయదేశాల కేంద్రాలను ఉపసంహరించు కోడమన్న స్వర్గీయ శ్రీ నెహ్రూ ప్రతిపాదనను కేవలం ఇండియా మంకుపట్టు సడలిపుగా మాత్రమే చైనా వార్తాసంస్థ వ్యాఖ్యానించినట్లు శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి తెలిపారు.

భూటాన్‌లో దొంగ రేడియో కేంద్రాలు

భూటాన్‌లో రహస్యంగా భారత వ్యతిరేక ప్రచారం చేయడానికి పిని యోగించబడుతున్న దొంగరేడియో కేంద్రాలను పట్టుకోడానికి భూటాన్ ప్రభుత్వానికి ఇండియా సాయపడగలదని లోకసభలో మరోప్రశ్నకు జవాబుగా శ్రీ లాల్ బహద్దరు శాస్త్రి చెప్పారు. భూటాన్‌తో ఈ విషయం సంప్రదిస్తామన్నారు.

బర్మాలోని భారతీయులు

భారత దేశానికి రాదలిచిన భారతీయులందరినీ బర్మానుండి రప్పించడానికి ప్రభుత్వం తలపెడుతున్నట్లు మరోప్రశ్నకుజవాబిస్తూ దేశ గతశాఖ డిప్యూటి మంత్రి శ్రీ దినేశ్ సింగ్ తెలియజేశారు యెంతమంది తిరిగి వస్తారో ఇప్పుడే చెప్పజాలము కాని బహుశా లక్షల్లో ఉండవచ్చునన్నారు- బర్మా భారతీయుల కడగండ్లను గురించి రాదాపు 30 మంది ఎంపీలు నేడు ప్రశ్నించారు- ఒక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీదినేశ్ సింగ్ బర్మాలో దుకాణాలన్నీ జాతీయం చేయబడిన పిమ్మట వెయ్యిమంది భారతీయులు తిరిగివచ్చినట్లు చెప్పారు. కలకత్తా-రంగూన్‌ల మధ్య విమాన ప్రయాణాలసంఖ్య అధికం చేయబడగలదనీ అలాగే రంగూన్ నుండి విశాఖపట్నం, మద్రాసులకు నౌకలుకూడా యెక్కువచేయ బడుతాయనీ ఆయన ప్రస్తావించారు. జాతీయం చేయబడిన వ్యాపారానికి తగు నష్టపరిహారం, యితరఆస్తుల పరటాయింపులను గురించి భారతప్రభుత్వం ఆలోచిస్తున్న దన్నారు- తగు ఏర్పాట్ల నిమిత్తం భారత రాయబార కార్యాలయంలో భారతీయుల అధికారాల స్వీకరణ ప్రస్తుతం నిలిపివేయ బడిందట. బర్మానుండి భారతీయులు రావడానికి యెట్టి నిర్బంధాలు, నిషేధాలూ లేవనికూడా ఆయన తెలియజేశారు

—....

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెసుకు 70 సీట్లు

రావచ్చని ఆశాభావం

హైదరాబాదు, జూన్ 1

గత మున్సిపల్ ఎన్నికల్లోతిరిస్థానాలు పొందినకాంగ్రెస్ రానున్నముగా పల్ ఎన్నికలలో 70 స్థానాలుపైగా పొందనున్నట్టు ఆశించ బడుతున్నది- యిదివరకే నాలుగు స్థానాలు పోటీ లేకుండా వచ్చాయి-

—

కొవ్వలి ఎన్నికల కొట్లాటలో 15 మందికి గాయాలు

హైదరాబాదు, జూన్ 1

కొవ్వలిలో పంచాయత్ ఎన్నికల ప్రచార సందర్భంలో 15 మందికి గాయాలు తగిలినవి- వారిలో పది మందికి ఆసుపత్రిలో వైద్య చికిత్స నల్పారు- ముగ్గురి పరిస్థితి చాలా తీవ్రముగా ఉంది.

గాయపడిన వారిలో యెవ్వరూ మరణించలేదని ధృవీకరించ బడినది. ఏలూరు పోలీసులు ఈ సందర్భంలో 76 మందిని అరెస్టు చేశారు.

—....

బిహార్ వ్యవసాయ క్షేత్రాలలో నెహ్రూ చితాభస్మం

పాట్నా, జూన్ 1

బిహారులోని సమాజాభివృద్ధి బ్లాకులకు చెందిన ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో ఆవహర్లాల్ చితాభస్మాన్ని చల్లుతారు.

బిహారు విద్యామంత్రి శ్రీ పిన్హా పండిట్‌జీ చితాభస్మ పాత్రతో జూన్ 4న పాట్నా చేర్తారు. ఆ సాయంత్రం గాంధిమైదానంలో బహిరంగ సభ జరుగుతుంది.

జాతీయ సమైక్యతను సుపటిష్ఠం చేయడమే నెహ్రూకు ఉత్తమనివాళి

దారిద్ర్య నిర్మూలనకు ప్రతిఒక్కరూ పరిశ్రమించడమే లాల్ బహదూర్, మీనన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 1

జాతీయ సమైక్యతను పటిష్టము చేయడము, విశ్వశాంతి సాధనకై పరిశ్రమించడమే ప్రజానీకం శ్రీ నెహ్రూకు ఘటించగల ఉత్తమనివాళిఅని పోర్టుఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

ప్రధానమంత్రి నెహ్రూ విధానాలన్నీ లక్ష్యంచుకున్నట్టి దారిద్ర్య నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయడమే ప్రధాన కర్తవ్యమని వారు అన్నారు.

పారిశ్రామికీకృత భారతావనే పండిట్ నెహ్రూ స్మృతిచిహ్నమని ఈ సభలో ఆమోదించబడిన తీర్మానము పేర్క



హైదరాబాద్-ఎ

బుధవారం జూన్ 3

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనంభక్తి పాటలు, 7-30 ఎస్. వెంకటరామన్, 7-45 ఎస్. వి. పాటన్‌కర్: వయొలిన్, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం: బృందగానము, 8-30 వి. వి. నీలా రాయ్: వీణ, 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడనుండి కేంద్రం), 1-00 మహిళా సమాజము శ్రీల కార్యక్రమము, 1-30 హసన్ మహమూద్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 సాంఘీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్, 7-30 హైదరాబాద్ బి వలె, 8-00 నాటిక (మద్రాసునుండి కేంద్రం), 8-30 ఎస్. వి. పాటన్‌కర్: వయొలిన్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి కేంద్రం) 9-45 (రూపకము ఉర్దూ), 10-15 ఎస్. వి. పాటన్‌కర్: వయొలిన్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఎస్. వెంకటరామన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ [4990 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు; 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 కాన్సర్ట్: నిలయ విద్వాంసులు, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 వర్తమాన విశేషాలు, 9-25 విరామ సంగీతం, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 వి. వి. నీలా రాయ్: వీణ, 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాదునుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రసార విశేషాలు, 7-20 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 టి. కె. గోవిందరావు, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతము (హైదరాబాద్ నుండి రిలే), 8-30 హైదరాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము [హైదరాబాదునుండి రిలే], 1-30 ఫిల్ము సంగీతము, 1-40 హిం-వా. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 సాంఘీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, (హైదరాబాదునుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష ఎం. వి. ఎస్. వళుపతిసాధ్, 7-40 విరామ సంగీతము, 7-45 ఫిల్ము సంగీతం. 8-00 నాటిక (మద్రాసునుండి రిలే), 8-30 వాద్య బృందము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 వర్తమాన విశేషాలు. 9-25 మాణిమాల, 9-30 (ఢిల్లీనుండి రిలే). 9-45 లలిత సంగీతం; కె. ఎస్. వీరరాఘవన్, 10-00 టి. కె. గోవిందరావు, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన,

జాతిరత్నం జవహర్లాల్ కు అశ్రుతర్పణం:

పవిత్రాత్మ శాంతికై ఊరూరా ప్రార్థనలు

పోస్టు ఆఫీసు రిక్రియేషన్ క్లబ్

ప్రధాని నెహ్రూ మృతిపట్ల శోకం బజారు పోస్టాఫీసులో సంతాపసభ జరిగినది. ఆయన మహోన్నత సేవల గురించి సబ్ పోస్టుమాస్టరు శ్రీ కె. సి. హెచ్. వెంకటరమణ, ఏ. సి. లక్ష్మణాచారి గంధ, జోయెల్, టి. థామస్ గ్ ప్రసంగించారు. శ్రీ ప్రసంతాపాన్ని తెలియ జేసి తీర్మానాన్ని ఆమోదించి శ్రీమతి ఇందిరాగాంధీకి పంపారు. ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

సర్వీసు కమీషను

ఆంధ్రప్రదేశ్ పల్లికు సర్వీసు కమీషను రిక్రియేషన్ క్లబ్ వారు నెహ్రూ నిర్యాణపట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తపర్చారు. జవహర్లాల్ మహోదాత్తుడైన దేశభక్తుడూ, ఉత్తేజకరాయకుడు, జాతినేత, మానవతావాది, ప్రపంచ నాయకుడనీ, ఆ కమీషను అభివర్ణించినది.

సికింద్రాబాదులోని వంటపాత్రల ఉత్పత్తిదార్లు

శ్రీ వెంకటేశ్వర ఇత్తడివర్కు ప్రొప్రైయిటరు శ్రీ శ్రీపత్ బిఠల్ అధ్యక్షతన సికింద్రాబాద్ లోని దేశప్రాంతంలో వంటపాత్రల ఉత్పత్తిదార్లు సమావేశమైవండిట్ నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ వై. ఎస్. రావు, బి. ఆలూరి, బి. రంగయ్య, ఎస్. అనంతాచారి, ఈ సందర్భంలో మాట్లాడారు

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి (రిలే

కడప

266.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

మహబూబ్‌నగరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అస్తమయవార్త విన్న వెంటనే మహబూబ్‌నగరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన సంతాపసభ ఏర్పాటు చేయబడినది.

తమ తీవ్రసంతాపాన్ని వ్యక్తం చేయడానికిగాను బ్యాంకు సిబ్బంది యావత్తు సమావేశమై ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి

జాతినేత జవహర్లాల్ మృతిపట్ల హైదరాబాదు రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి తమతీవ్ర విచారాన్ని వెలిబుచ్చినది. నెహ్రూ నిర్యాణము యావత్ దేశాన్నే కాకుండా నిఖిల ప్రపంచాన్ని శోకసముద్రంలో, ముంచివేసినదనీ, ఈ ఘోరదుస్సంఘటనను జాతి అనుభవించవలసివుందనీ ఈ మండలి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

పంచశీలా రిక్రియేషన్ క్లబ్ సహకార సంఘం

ప్రెసిడెంటు శ్రీ యం. మాధవరెడ్డి అధ్యక్షతన పంచశీలా క్లబు రిక్రియేషన్ వర్గ సహకార సంఘం కార్యనిర్వాహకవర్గం సమావేశమై తీర్తి శేషుడైన నాయకుని మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచినది.

జడ్‌చర్ల ధాన్యవర్తకుల సంఘం

జవహర్లాల్ నెహ్రూ నిర్యాణపట్ల జడుచర్ల ధాన్యవర్తకుల సంఘం తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచి ఒక తీర్మానాన్ని ఆమోదించినది.

ఆర్యసమాజ్

జంటనగరాలలోని ఆర్య ప్రతినిధి సభ, ఆర్యసమాజ్ సంస్థలు సంతాపసభను ఏర్పాటుచేసి శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సభకు ఆర్యప్రతినిధి సభ అధ్యక్షుడు పండిత్ నరేంద్రజీ అధ్యక్షత వహించారు. శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకార్, పండిత్ గంగారాం, పండిత్ మనోహర్ లాల్ జీ, కె. సీతయ్యగుప్తా, నెహ్రూ గుణగణాలను వివరిస్తూ ప్రసంగించారు. ఆయన ఆత్మశాంతికై ప్రార్థనలు సల్పారు.

దివ్యజ్ఞానసమాజం

నెహ్రూ ఆత్మశాంతికై దివ్యజ్ఞాన సమాజం హైదరాబాద్ శాఖవారు మే 27,29 తేదీలలో శివానంద గ్రంథాలయం ఆవరణలో ప్రార్థనలు సల్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

భారత ప్రజల హృదయాధినేత శ్రీ నెహ్రూ నిర్యాణంపట్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం మినిస్టీరియల్ సిబ్బంది వైస్-చాన్సలరు డా॥ డి ఎస్. రెడ్డి అధ్యక్షతన సమావేశమై తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచినది. సంతాప తీర్మానాన్ని ఆమోదించి. భారత రత్న నెహ్రూ ఆత్మశాంతికై ప్రార్థనలు సల్పారు.

బన్సీలాల్ పేట

సికింద్రాబాదులోని బన్సీలాల్ పేటలో నెహ్రూ నిర్యాణపట్ల ఒక సంతాపసభజరిగినది కీర్తిశేషుడైన ఆ నాయకుని గుణగణాలను పెక్కుమంది వ్యక్తులువ్యక్తపర్చారు. ప్రస్తుతక్లిష్ట పరిస్థితిలో ఆయన అస్తమించడం దేశానికి తీరని నష్టమనీ పేర్కొన్నారు.

లాలాగూడా

స్వర్గీయ శ్రీ నెహ్రూకు లాలాగూడా వాసులు శ్రద్ధాంజలి అర్పించారు ప్రధానమంత్రి కావించిన అపూర్వమైన సేవలను ప్రస్తుతించారు. రాష్ట్రసమాచారశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రధాని త్యాగశీలాన్ని ప్రస్తావిస్తూ. దేశలోని ప్రతి పౌరుడూ ఆయన అడుగుజాడలలో నడువాలనీ ఉద్బోధించారు. శ్రీమతి నళోజినీదేవి తదితరులు కూడా ప్రసంగించారు,

భారతీయబుద్ధమహాసభ

భారతీయబుద్ధమహాసభ లాలాగూడాలోని బుద్ధ విహారంలో సంతాపసభ ఏర్పాటుచేసి నవశకాధిష్ఠకర్తయైన జగన్నేత జవహర్లాల్‌కు నివాళి అర్పించారు. ఈ సంతాపసభకు శ్రీ ఎస్. భరాదే అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు కె. గెయిక్వాడ్, ఎస్. ఎల్. శాంతేల్ స్వర్గీయ నాయకుని బహుముఖ సేవలను ప్రస్తుతించారు.

ఆదిలాబాదు క్లబ్బు

జాతినేత జవహర్లాల్ నెహ్రూ నిర్యాణపట్ల ఆదిలాబాద్ క్లబ్బు తీవ్ర సానుతాపాన్ని వ్యక్తపరిచినది.

నిర్యాణ వార్త అందిన వెంటనే జిల్లా అధికారులు; ఇతర అనధికారులు

సమావేశమై ఆయన గుణగణాలను ప్రస్తావించారు.

నాగాయలంక

నెహ్రూ నిర్యాణవార్త వినగానే ప్రజలు దుఃఖసాగరములో మునిగారు. గ్రామమంతా రాజకీయ వివక్షతలేకుండా పూర్తిహర్తాళ్ జరిగింది. నెహ్రూ ఫొటోతో గొప్పఊరేగింపు తీశారు. సంతాపసభకు శ్రీ పి. శ్రీరాములు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు ఘంటశాల రామమూర్తి, కాపూరి వెంకట్రామయ్యచౌదరి, పుప్పల కుటుంబయ్య, అమ్ముల సుబ్రహ్మణ్యము తలశిల బలరామకృష్ణమూర్తి, కె. సీతారామస్వామి నెహ్రూపండితుడు దేశానికి చేసిన సేవను కొనియాడుతూ ప్రసంగించారు శ్రీ మండవ శ్రీరామమూర్తి వందనసమర్పణ చేశారు.

పేరాల

శ్రీ నెహ్రూ దివంగతులైన సందర్భమున పేరాల మాష్టరు నివర్సు అసోసియేషన్ వారు హర్తాలుజరిపిరి. సంఘ అధ్యక్షులైన శ్రీ బిట్రాగుంట వయ్య అధ్యక్షతన సంతాపసమావేశం జరుపబడినది.

శ్రీయుతులు జి. కోటయ్య, శింగిరేసు కేశవరావు, బిట్రా రాఘవయ్య ఈ సందర్భంలో మాట్లాడారు.

క్రాంతి వార్తాలయం

ప్రధాని నెహ్రూ ఆకాలమరణంపై క్రాంతి వార్తాలయము అధ్యక్షతన సంతాపసభ చుడిబజార్‌లో ఏర్పాటు చేయబడింది. శ్రీ జి. సందేశ్వర్ అధ్యక్షత వహించారు. ఆయన ఆత్మశాంతికై రెండునిమిషాలపాటు మౌనము పాటించబడినది. శ్రీ షేఖుబురహానోద్దీన్, టి. హరిప్రకాశ్ తదితరులు ఈ సందర్భంలో మాట్లాడుతూ సంతాపాన్ని వ్యక్తపర్చారు.

గంభీరరావుపేట

శ్రీ నెహ్రూ మృతిపట్ల సంతాప సూచకముగా శ్రీ ఎల్. రామేశ్వరరెడ్డి అధ్యక్షతన గాంధీచౌకువద్ద గ్రామప్రముఖులు ప్రభుత్వోద్యోగులు సమావేశమై ఆయన ఆత్మశాంతికొరకు మౌనము పాటించి ఈక్రింది విధముగా తమ సంతాపాన్ని వ్యక్తపర్చారు. శ్రీయుతులు శేషయ్యశర్మ, కృష్ణారెడ్డి, ఖాసుద్దీన్, అబ్దుల్ సత్తార్, ఎల్. రాధధర్మారెడ్డి, ఎల్. బాలకిష్టారెడ్డి, సదాశివరెడ్డి, శాఖలీ, నూరుల్లా హుసేన్ ప్రసంగించారు.

మిర్యాల గూడెం

శ్రీ నెహ్రూ ఆకస్మిక నిర్యాణ వార్త విన్న వెంటనే రెండు రోజులు వ్యాపార సంస్థలు, సినిమాలు మూసివేశారు. తదితర వినోద కార్యక్రమాలు రద్దు చేయబడినవి. వర్తకసంఘ ప్రజాన స్థానిక గాంధీ పార్కులో సంతాపసభ ఏర్పాటు చేయబడినది. పురప్రముఖులు శ్రీ నెహ్రూ గుణగణాలను ప్రస్తుతించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరవలెనని వారి ఆశయము, ప్రపంచములో వర్ధిల్లవలెనని భగవంతుని ప్రార్థించుతూ వారి కుటుంబమునకు రాష్ట్రపతికి యీసభ గాఢ సంతాపము వెల్లిబుచ్చుతూ తీర్మానించబడినది.

ఎస్. ఆర్. టి. సి. కాలనీ సంఘం

మన భారత జాతి నాయకత్వము వహించి మన స్వాతంత్ర్య సముపార్జనకు తన జీవితమును అంకితము చేసి మన జాతీయోన్నతిని వికసింప జేసిన మన ప్రియమైన నాయకుడు శ్రీ పండిత జవహర్లాల్ నెహ్రూ ఆకస్మిక మరణమునకు ఆర్. టి. సి. కాలనీవాసులందరు, ఆర్. టి. సి సంక్షేమ సంఘ గ్రంథాలయములో 27-5-64 రాత్రి సమావేశమై సంతాపసభను జరుపుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలుగుటకు ప్రార్థనలు చేసినారు.

అగ్నికుల క్షత్రియ సంఘం

విజయవాడలోని అగ్నికుల క్షత్రియ సంఘ కార్యాలయములో ప్రధాన కార్యదర్శి అవనిగడ్డ నాగభూషణం అధ్యక్షతన సంతాపసభ జరుపబడినది. సభలో కోశాధ్యక్షులు వడకుటి అప్పారావు వర్మ, జాయింటు సెక్రటరీనాయుడు రామానుజం నెహ్రూకు తోహార్లు సమర్పించారు.

బోధన్

నవభారత నిర్మాత శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఆకస్మాత్తుగా మరణించినందుకు బోధన్ పౌరులు తమ గాఢ సంతాపాన్ని తెలియజేయుచూ, వారిఆత్మకు శాంతి గలుగునట్లు భగవంతుని ప్రార్థించుచున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధికి వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

వనపర్తి

పండిట్‌జీ మరణవార్త వినగానే వనపర్తి ప్రజలు తీవ్ర విచారం స్తంభించిపోయింది. యీ విషాద వార్త విన్న వెంటనే పురములోని హోటళ్లు, పాన్ దుకాణాలు, కిరాణా, జవుళి అంగళ్ళు, యితర వ్యాపార సంస్థలు, సినిమాలు, ప్రభుత్వకార్యాలయాలు మూసివేయ బడినవి. ప్రజలు గుంపులుగుంపులుగా రేడియోల దగ్గర మూగి యెప్పటికప్పుడు వార్తలను విన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై పతాకాలవనతం చేయబడినవి. ఈ పరిస్థితి 28వ తేదిన గూడ ఉండింది. 28 నాడు మధ్యాహ్నము పండిట్ జీ పటమును ఊరేగింపులో తీశారు. పల్లకీబోయీలు ధరించిన ప్రజలు ప్రభుత్వోద్యోగులు ఊరేగింపు అనంతరం స్కూలుమైదానంలో సంతాపసభ జరిపి నెహ్రూజీ ఆత్మశాంతి కొరకు ప్రార్థిస్తూ సంతాప తీర్మానం చేశారు. సంతాపసభకు శ్రీ యం. వీరయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చిరాగ్ అలీ, డా॥ బాలకృష్ణ, కె. ముత్యాలరెడ్డి నెహ్రూ జీవితవిశేషాలను, ప్రజ్ఞలనుగూర్చి ప్రశంసిస్తూ అంతటి మహానాయకుడు లభించుట దుర్లభమని పేర్కొన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

దక్షిణభారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యకర్తలు సభ కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మ అధ్యక్షతన ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆకస్మికమృతికి సంతాపసభ జరిపారు. దివంగత ఆత్మకు శాంతిని ప్రసాదించవలసినదిగా ప్రార్థిస్తూ అందరూ రెండు నిమిషాలు మౌనమువహించిరి. తీర్థకర్మ శాతివిద్యాపథంలో నెహ్రూగారితో జరిగిన అనుభవాలను వివరిస్తూ వారి గుణగణాలను గురించి మాట్లాడిరి. శ్రీ చవాకుల నరసింహమూర్తి ఉపన్యసించిరి

కామారెడ్డి

కామారెడ్డి తాలూకా ప్రజలు, అధికార, అనధికార ప్రముఖులు గంజలోని గాంధీ పార్కు మైదానములో సమావేశమై నెహ్రూ మృతిపట్ల గాఢసంతాపమును వెల్లడించారు ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాల మౌనము వహించిరి, నారాయణరెడ్డి; కె. ఎర్. రాజారెడ్డి; ఆర్. డి. ఎ శ్రీలక్ష్మణరావు, కె. రాజారెడ్డి, కె. గంగాగౌడ్; మధుసూదన్ రెడ్డి; గన్నారం సర్సాగౌడ్; మహమ్మద్ సర్వర్; రామారావు; డి. పుష్పకుమారి; వీరవల్లి రాఘవాచార్లు ఈ సందర్భంలో మాట్లాడారు

శ్రీ నెహ్రూ ఆత్మశాంతికై శ్రీ మహమ్మద్ అబ్దుల్ కబీరు మెడికల్ ఆఫీసరు ఆధ్వర్యమున భారత్‌రోడ్‌లోని వ్యాపారస్తులు బదువందలమంది బీదలకు అన్నదానము చేశారు. శ్రీ హిమ్మత్‌లాల్; రతన్‌లాల్; సి. రాజలింగం; సర్దార్ హన్మంత్ రావు మరియు ఆరెపల్లి నారాయణ ఈ అన్నదానంలో పాల్గొన్నారు.

జెడ్‌చర్ల

ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మరణవార్త తెలియగానే ప్రజలు విభ్రాంతి చెంది శోకసముద్రములో మునిగిపోయారు వెంటనే ఊరేగింపుతో అన్ని కార్యక్రమములు ఆపివేశారు. సాయంత్రము మున్సిపల్ ఆవరణలో పంచాయతీ అధ్యక్షుల ఆధ్వర్యములో పేలసు ఖ్యలో ప్రియతమ నాయకుని ఆత్మశాంతికై ప్రార్థనలు చేశారు. శ్రీ కొత్త కేశవులు డాక్టరు సదాశివరావు, ఆర్. నారాయణ, కె. వి. రెడ్డి, మల్లయ్య నెహ్రూకు నివాళి అర్పించారు.

ఎల్లారెడ్డి తాలూకా

నెహ్రూ మరణవార్త విన్న వెంటనే స్థానిక ఎల్లారెడ్డిలోని మొత్తం దుకాణములు, మార్కెటు మూసివేయబడినది. మొత్తం దుకాణదార్ల మరియు వర్తక సంఘ కార్యకర్తలు సర్వసభ్యులందరు బిందరుయందు సమావేశము అయిన పిదప వర్తకసంఘము ఎల్లారెడ్డి తాలూకా సెక్రటరీ శ్రీ పి. పోశెట్టి తోహార్లు అర్పించిన పిదప మొత్తము వర్తకులందరు వందమంది పైగా దుఃఖ సముద్రములో మునిగి నిరాశ ఊరేగింపు తీయలేదెను. తరువాత సమావేశములిందర్ లో ఏర్పాటు చేసి తర్వాత రెండుదినములు మొత్తం మార్కెటు మూసివేశారు.

కరీంనగర్ లోకల్ లైబ్రరీ అథారిటీ

కరీంనగరంజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ పక్షమున జిల్లాకేంద్ర గ్రంథాలయమున పౌరుల సమావేశము జరుపబడినది. లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్‌మన్ శ్రీ వి. వెంకటరామారావు, శ్రీ కె. శుక్కారావు (అడ్వొకేటు) శ్రీ నెహ్రూ గుణగణములను గూర్చి మాట్లాడిరి. పండిత జవహర్ లాల్ నెహ్రూ హత్యానంతరమునకు గాఢ సంతాపమును ప్రకటించుచు తీర్మానించిరి. రెండు నిమిషములు మౌనముగ యుండి శ్రద్ధాంజలి ఘటించిరి

....

షాద్‌నగర్, జూన్ 1

గత సోమవారం 26వ తేదీనాటి రాత్రి ఎక్స్‌ప్రెస్ బండి ఢీకొన్న ఒక వ్యక్తి దుర్మరణం పాలయినారు. ఆ వ్యక్తి రైల్వే ఉద్యోగిఅని తెలియుచున్నది.

ఖమ్మంలో పంచాయత్ అధ్యక్షులు

1-6 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సూచన.

ఖమ్మం, జూన్ 1

సమితి మరియు పంచాయత్ ఎన్నికలు మరియు నామినేషన్‌లకు సంబంధించి ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంగళరావు దాదాపు 800 గ్రామాలలో పర్యటించారు.

కార్యకర్తలు బాగా సహకరించినందుకు ఆయన విలేఖరుల గోష్ఠిలో కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెసుకు బహిర్మ దమైన మెజార్టీ రాగల దనీ, కనీసం 186 పంచాయత్ ప్రెసిడెంట్లు పోటీలేకుండా ఎన్నిక కాగలరన్న ఆశాభావాన్ని శ్రీ వెంగళరావు వ్యక్తపర్చారు.

నేటి నుండి గురువారం వరకు

ఉదయం 11-30 గం॥

ప్రత్యేక ఆటలు:

ముగ్గురు వీరులు

(తెలుగు)

తారాగణం: జి. వి. సరోజ, తంగవేలు వగైరా.

కమల్ - హైదరాబాద్

6వ సంయుక్త వారం!

దర్శన్స్:

శామ్‌సన్

(ఈస్ట్‌మన్ కలర్)



నౌరంగ్ - హైదరాబాద్

శ్రీ శాయ్ - బొల్లారం

ఆటలు: 3-15, 6-30, 9-30

నౌరంగ్ టాకీసులో ప్రధాని నెహ్రూ అంత్యక్రియల పూర్తి నిడివి చిత్రం చూపబడుచున్నది.

-మహేశ్వరి విడుదల.

36వ వారం!

బసంత్ సోదరాబాద్ అంజలి పిక్చర్స్

మా వ్యక్తిదయాలపై గాఢ ప్రేమ ముద్రవేసే మహత్తర చిత్రం!

మాగమనములు

బసంత్ అంజలి

2-30, 6-15, 9-30 6-15, 9-30

ప్రధాని నెహ్రూ అంత్యక్రియల పూర్తి నిడివి చిత్రం చూపబడుచున్నది.

నేటి రాత్రి

ప్రాణమవలె పగబట్టి రేయవలెమీదకురికే సమాజంలో ప్రణయబంధపు విలువలు చూపే సామాజిక గాథ

బి. ఆర్. ప్రొడక్షన్స్:

మీటల మీది పెళ్ళి

6వ సంయుక్త వారం!

నేడే చూడండి



అశోక్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30,

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

తా: జగ్గయ్య, చలం, రమణమూర్తి, రమణారెడ్డి, సి. ఎస్. ఆర్. కుటుంబరావు, పేమలత, కృష్ణకుమారి, గుమ్మడి, సూర్యకళ.

నిర్మాత, దర్శకుడు:

ఘంటసాల కృష్ణమూర్తి

సంగీతం:

అశ్వత్థామ

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-00, 9-30

మరియు సుందర్ - ఖమ్మం మెట్ట

రాజేశ్వర్ టాకీసులో ప్రధాన మంత్రి నెహ్రూ అంత్యక్రియలు ఊరేగింపు న్యూస్ రీల్ చూపబడుచున్నది.

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

13వ వారం!

విఠల్ ప్రొడక్షన్స్:

నవగ్రహ పూజా మహిమ

తా: కాంతారావు, వాసంతి, రాజనాల, గీతాంజలి.

విజయలక్ష్మి రాహత్

కమీర్‌పేట ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

మరియు

జి. ఆర్. టాకీస్ - హన్మకొండ

తీరందాజ్ - కరీంనగర్

5-6-64 నుండి:

వెంకటలక్ష్మి - ఖమ్మం మెట్టు

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం!

సురేష్ ప్రొడక్షన్స్:

రాముడు-భీముడు

సాగర్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

సాగర్ టాకీసులో ప్రధాని నెహ్రూ అంత్యక్రియలు పూర్తి నిడివి చిత్రం చూపబడుచున్నది.

—వాణి విడుదల.

అతి తేలిక

మీకు

కావలిసిందల్లా

రు. 5/-లు

మాత్రమే

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌లో

సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్

ప్రారంభించడానికి

బ్యాంక్ ఛార్జీలు లేవు - పైగా సాలీనా నూటికి రు. 3/-లు వడ్డీకూడా మీకు లభిస్తుంది.

నేడే మీకు సమీపంలోవున్న బ్రాంచికి వెళ్లండి:

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

(యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది. మెంబర్ల బాధ్యత పరిమితం) NGB/61TEL

హైదరాబాద్‌లో బ్రాంచి: ఆబిడ్ రోడ్

ఐరోపా భీముడు

మ్యూనిక్, జూన్ 1

లుడ్విగ్ వెర్నర్‌కు గల ఐరోపా భీముడు అనే ప్రసిద్ధిని కాదనగల వారెవ్వరూ ఇ తవరకు కనిపించలేదు. ఈయన బవేరియా అల్పిమాన్సలోని రోజెన్ హీమ్‌లో నివసిస్తున్నాడు. ఆయనను వినోదంగా చూడడానికి అనేక మంది పసారు. ఆయన పొడవు 185 సెంటీమీటర్లు. ఛాతీపై బరువు 190 సెంటీమీటర్లు బరువు 224 కిలోగ్రాములు. యాత్రీకులను ఆకర్షించడానికి ఈయన కాస్త పెట్టుబడి పెట్టవలసివస్తూంది. అది కూడా ఆయన తిండికి కాదు (ఆయన రోజుకు ఒకే రకపా భోజనం చేస్తాడు) దుస్తులకు, దర్జీ చార్జీలకు, ఈయన సూటుకు ఎనిమిది మీటర్ల గుడ్డ అవసరం కావడం ఆయన ఖర్చులకు కారణంగావుంది.

(యు. పి. యస్.)

కొత్త రకం కుట్టు పద్ధతి

లండన్, జూన్ 1

మామూలు పద్ధతిలో దుస్తుల వంటి వాటిని కుడితే వాటిమీద కనిపించుతవి కుట్లు. ఉత్పత్తి పరిశ్రమల వంటి వాటిలో అట్టి కుట్లు కనిపించకుండా కుట్టే పద్ధతిని బ్రిటన్‌లో రూపొందించారు. కృత్రిమ నూలులో దుస్తులను తయారుచేయడానికీ, ప్లాస్టిక్ సంచుల వంటి వాటిని తయారుచేయడానికీ బాగా ఉపయోగపడుతుంది ఈ పద్ధతి. సూక్ష్మదర్శినిలో పరిశీలించినా కుట్లు కనిపించవు. నైలాన్, టెరిలిన్. దుస్తులను ఈ పద్ధతిలో తయారుచేస్తే చాలా కాలం మన్నుతవి.

5-6-64 శుక్రవారం
మ॥ 12-30 గం.
గొప్ప విడుదల
సర్గమ్ చిత్రాస్:
రుస్తుమే రోమ్

తా: దారాసింగ్, విజయచౌదరి, అజాద్, ఇందిరా, రాజన్‌కపూర్, సుందర్, మధుమతి, టైగర్ టోగే ప్రసింగ్, అల్ రడ్‌గోయా, సాదాదర్ సింగ్, పేరి, ఇస్తాయిల్ అజాద్. జానీబాబు మరియు సన్ ఆఫ్ కాంగ్ (కింగ్ కాంగ్ నెవ్యూ)

దర్శకత్వం: రాధాకాంత్ సంగీతం: సుదీప్‌కుమార్

ప్యాలెస్-హైదరాబాద్
నటరాజ్-సికింద్రాబాద్
—డిలక్స్ ఫిల్మ్స్ విడుదల.

5-6-1964 నుండి
దిల్ షాద్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
జూన్ 5, 6, 7 తేదీలు 4 ఆటలు:
ఈ సంవత్సరపు ఉత్తమ చిత్రం
రచన, నిర్మాణం, దర్శకత్వం: కె. ఎ. అబ్బాస్
షెహర్ ఔర్ సప్నా

ఆటలు: 12-15, 3-30, 6-30, 9-'0

Edited Printed and Published by N. Narothan Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A. P.

కామారెడ్డిచెరువు దుస్థితి

సహకార సంఘానికి అధీనం చేయాల్సిందిగా విజ్ఞప్తి

కామారెడ్డి, జూన్ 2

కామారెడ్డి స్థానిక గంగపుత్రుల కృషి ఫలితముగా మత్స్య శాఖ వారు చెరువులో వేసిన సముద్రపు చేపలు కొన్ని వేలుగా తయారయినందున మత్స్య శాఖవారు 1952 సంవత్సరము నుండి చెరువును నేటి వరకు తమ అధీనములో నుంచుకొనిరి. అందువల్ల సుమారు 500 మంది గంగపుత్రులు వృత్తినికోల్పోయిరి. ప్రతి సంవత్సరము వేసవి కాలములో మత్స్య శాఖ వారు చేపలను పట్టినప్పుడు స్థానిక గంగపుత్రుల సహాయము తీసుకొనుచుండిరి. కాని ఈ సంవత్సరము 1964 లో స్థానిక గంగపుత్రుల సహాయము తీసుకొనక మత్స్య శాఖ కొంత మంది ఉద్యోగులతో నే చేపలు పట్టించుటవలన చెరువులో నున్న సగము చేపలు చనిపోయి కాకులు, గద్దల పాలైనవి. ఇట్టి పరిస్థితులపయి కామారెడ్డి మత్స్య సహకార సంఘ కార్యదర్శి శ్రీ సంఘం బాలయ్య మత్స్య శాఖ డైరెక్టర్‌కు చేపల దుస్థితి తెలియజేసిరి. చనిపోయిన కొన్ని వేల చేపలను భూమిలో పాతిపెట్టిరని నాలుగు మోటారుల నిండా తీసుకు వెళ్ళి చెరువు దిగువనగల వాగులో పడవేసిరని తెలుస్తున్నది.

కామారెడ్డిలో మత్స్య సహకార సంఘము యున్నది. మత్స్య శాఖ వారు ప్రతి సంవత్సరము యీ చెరువులో చేపలపెంచు విషయమయి కొన్ని వేల డబ్బు ఖర్చు చేయుచున్నది. మత్స్య శాఖవారు యీ చెరువును సొసైటీకి యిచ్చి తమకు కావల్సిన చేపల విత్తనములను సొసైటి నుండి తీసుకొనుటకు అగ్రిమెంటు వ్రాయించుకొనిన ఇట్టి చెరువు విషయమయి ప్రతి సంవత్సరము మత్స్య శాఖ సిబ్బందివయి ఖర్చు పెట్టుచున్న కొన్ని వేల రూపాయలు మిగులుటయే గాక నిరుద్యోగులయిన గంగపుత్రులకు తమ వృత్తిని కల్పించినవారగుదురని సూచించ బడుతున్నది.

నెహ్రూ మృతికి న్యూకాజిల్ సంతాపం

లండన్, జూన్ 1

"వాస్తవంగా ప్రపంచపౌరుడయిన గొప్పభారతీయుని మృతికి" సంతాపం తెలియజేసి జోహారు లర్పిస్తున్నామని న్యూకాజిల్ అపాన్ టైన్‌లోని బ్రిటిష్ కౌన్సిల్ కేంద్రంలో భారతీయ సంఘము ఆధ్వర్యాన జరిగిన సమావేశములో తీర్మానించినారు. శ్రీ నెహ్రూ మృతికి సంతాపం ప్రకటించడానికి ఏర్పాటయిన ఈ సమావేశం శ్రీమతి ఇందిరా గాంధీకి సానుభూతి సందేశం పంపింది.

శ్రీ నెహ్రూ మానవతా కృషినీ, దేశభక్తినీ, కామన్‌వెల్త్‌లో విశ్వాసాన్నీ, అంతర్జాతీయ మైత్రి, ఐక్యతను ప్రబోధించేవారి తాత్విక దృష్టినీ తీర్మానములో ప్రస్తావించినారు.

పంట మొక్కల క్రిములను చంపే కొత్త మందు

లండన్, జూన్ 1

తృణధాన్యాల మొక్కలకు చెరుపు చేసే రకరకాల క్రిములను సంహరించేందుకు ఉపయోగపడే కొత్త మందును బ్రిటన్‌లో తయారు చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో దీనిని ఉపయోగించి చూచారు. 1965 లో అమ్మడానికి లభించుతుంది. ఈ మందు మొక్కకు ఉండే క్రిములను మొక్క వేళ్ళలోకిపోయి అక్కడి క్రిములను సంహరించుతుందట.

భారత్ - జర్మనీ ఆర్థిక కేంద్రం

డుస్సెల్ డార్ఫ్, జూన్ 1

న్యూఢిల్లీలోని భారత పెట్టుబడుల సంస్థవారు త్వరలో నే డుస్సెల్ డార్ఫ్ ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇలాంటివి ఇప్పటికి న్యూయార్కులో మాత్రమేవుంది. జర్మనీ భారీ పరిశ్రమల కేంద్రము అయిన డుస్సెల్ డార్ఫ్ నగరం-భారత్-జర్మనీ ఆర్థిక సంబంధాలకు ఇక కీలక కేంద్రము కాబోతున్నది. ఇండో-జర్మన్ వాణిజ్య మండలి వారి కేంద్రము కూడా ఇక్కడ ఏర్పడింది. భారతకు ఎగుమతుల సాంకేతిక సలహా సంఘము, హిందుస్తాన్ ఉక్కుకంపెనీ జర్మనీ కార్యాలయము కూడా ఈ నగరములోనే వున్నాయి. డుగల్ ఇండియా భవనము నిర్మాణము అవుతున్నది. ఈ విధముగా భారత్ జర్మనీ వాణిజ్య సంబంధాలు డస్సెల్ డార్ఫ్ ద్వారా ఇంకా ఎక్కువగా పెంపొందగలవు.

(యు.పి.ఎస్.)

ప్రయాగలో నెహ్రూ చితాభస్మ నిమజ్జీకరణ ఏర్పాట్లు

పంజాబు, సింహళంలోని నదులలో కూడా

న్యూఢిల్లీ, జూన్ 1

స్వర్గీయ నెహ్రూ చితాభస్మ పాత్రలను ప్రత్యేక రైలులో ప్రయాగ క్షేత్రానికి తీసుకు పోవాలని నిర్ణయించ బడిన తరువాత ఆ పాత్రలతో శ్రీమతి ఇందిరా గాంధి, నెహ్రూ కుటుంబపు ఇతర సభ్యులు, రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఉప రాష్ట్రపతి డా॥ జాకిర్ హుసేన్, శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి వెళ్లాలని నిర్ణయించబడింది.

అలహాబాద్ మేయర్ చితాభస్మ పాత్రల్ని స్వీకరించి పుష్పోపహారం సమర్పిస్తారు. తర్వాత వాటిని సాయుధ శకటముపై ఊరేగింపుగా త్రివేణి సంగమానికి కొంపోతారు. ప్రజాదర్శనానికై కొంత సేపు ఆ చితాభస్మ పాత్రల్ని నెహ్రూ కుటుంబపు భవనము "ఆనంద భవన్"లో ఉంచుతారు.

చితాభస్మాన్ని కొంత ఒక పాత్రలో ఉంచుకొని పంజాబు ఇరిగేషన్ మంత్రి రణవీర్‌సింగు నేటి ఉదయం చండీగఢ్‌కు వెళ్ళారు. పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ కైరాకు వాటినిస్వీకరించి పంజాబు నదిలో నిమజ్జనానికయి ఉంచి జూను 8 వరకూ ప్రజాదర్శనానికి అనుమతిస్తారు.

ప్రధాని భవనానికి, రాజఘాట్‌లో నెహ్రూ దహన క్రియలు జరిగిన ప్రదేశానికి జనప్రవాహము వస్తూనేఉంది; మే 29 న రాజఘాట్ ప్రదేశంలో ప్రారంభించబడిన గురుగ్రంథసాహెబు, రామాయణ పఠనాలు నిన్నటితో ముగిశాయి.

నెహ్రూ చితాభస్మాన్ని దేశమంతటాగల ప్రధాన నదులలో కలిపేందుకు, కార్యక్రమం అలోచించబడుతున్నది.

సింహళంలోని పవిత్ర నదుల్లో కూడా ఈచితాభస్మాన్ని తెప్పించి కలపడానికి ప్రయత్నించబడుతున్నట్లు కొలంబో నుండి వార్త చేరింది. సింహళంలోని బౌద్ధ విశ్వవిద్యాలయాల్లో ఒకటయిన విద్యాలంకార యూనివర్సిటీ ఈ అభ్యర్థనను సింహళం సాంస్కృతిక వ్యవహారాల మంత్రికి అందజేసింది. మహాబోధి సంఘము ఆధ్వర్యాన నిన్న భారత హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ బౌద్ధ భిక్షువులకు దానాదికాలు జరిపారు.

పంట మొక్కల క్రిములను చంపే కొత్త మందు

లండన్, జూన్ 1

తృణధాన్యాల మొక్కలకు చెరుపు చేసే రకరకాల క్రిములను సంహరించేందుకు ఉపయోగపడే కొత్త మందును బ్రిటన్‌లో తయారు చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో దీనిని ఉపయోగించి చూచారు. 1965 లో అమ్మడానికి లభించుతుంది. ఈ మందు మొక్కకు ఉండే క్రిములను మొక్క వేళ్ళలోకిపోయి అక్కడి క్రిములను సంహరించుతుందట.

శ్రీ శీలం సిద్దారెడ్డికి సన్మానం

[గోలకొండ పత్రిక విలేఖరి]

ఖమ్మం, జూన్

ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డికి మధిర తాలూకా బనిగెండ్లపాడు గ్రామంలో ఇటీవల బ్రహ్మాండమైన సన్మానం జరిగినది. మధిర తాలూకాకు చెందిన బనిగెండ్లపాడు, మీనవోలు, శఖునవీడు, చొప్పకట్ల పాలెం, అయ్యవారిగూడెం, తక్కెళ్ళపాడు, ఇనగాలి, నరసింహాపురం, మామునూరు బుచ్చిరెడ్డిపాలెం, రామన్నపాలెం, పెదగోపవరం, యర్రుపాలెం మున్నగు ముప్పయి గ్రామాల ప్రజల పక్షాన ఈ సన్మానసభ ఏర్పాటు చేయబడినది.

జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ మోరియా తమ ప్రసంగములో "సర్దార్ పటేల్ అమలాపురము కేశవరావు, మాడపాటి రామచంద్రరావు వంటి సుప్రసిద్ధ దేశభక్తులు, కాంగ్రెసు నాయకులు జన్మించిన యర్రుపాలెం ప్రాంతం జిల్లాలో నేకాక, యావత్ రాష్ట్రములో మా పేర్కొనదగినదని వారి తరువాత అదే శ్రేణికెంది, అసంఖ్యాక ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న శ్రీ సిద్ధారెడ్డి కూడా ఈ ప్రాంతీయులు కావడం గర్వకారణమన్నారు.

శ్రీ వేమిరెడ్డి ప్రకాశరెడ్డి శ్రీ సిద్ధారెడ్డి సేవలను విశదీకరించారు. శాసన సభ్యుడు శ్రీ దుగ్గినేని వెంకయ్య, అవధానుల వీరాంజనేయశాస్త్రి, బసవరాజు మధుసూదనరావు, మామునూరు నాగభూషణరావులు కూడా ప్రసంగించారు.

శ్రీ సిద్ధారెడ్డి తమ సన్మానానికి కృతజ్ఞులు తెలియజేస్తూ "నేను పుట్టి పెరిగిన గ్రామంలో సన్మానము జరగడం నా సుకృత విశేషమన్నారు.

అనంతరం శ్రీ సిద్ధారెడ్డిని అభిమానులు, మిత్రులు చాలా మంది నూతన వస్త్రాలతో, పూలమాలలతో ముంచెత్తారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ రామమోహనరావు కృతజ్ఞతలతో సభముగిసింది.

మెదడులో ప్రణాళాలు

పశ్చిమజర్మనీ డాక్టర్ల కొత్త పరిశోధనా పద్ధతి

ఎర్లాంజెన్, జూన్ 2

రోగి మెదడులో వ్రణం కలదని డాక్టర్లు తెలుసుకొనడానికి పూర్వము రెండు పరిశీలనా పద్ధతులు వుండేవి. ఒకటి ప్రాచీనపద్ధతి, కొన్ని లక్షణాలు మార్పులు, రిఫ్లెక్సులు ఆధారంగా దీనిని అనుసరించేవారు. ఇందులో కన్ను అదరడం అనేది ప్రధాన లక్షణము. రెండవది ఈ మధ్యనే ప్రచారంలోకివచ్చిన పద్ధతి. ఇది మెదడులో విద్యుత్ ప్రసార మార్పుల ద్వారా కనుగొనేది. దీనిని 1929లో జర్మనీ మానసిక శాస్త్రజ్ఞుడు హాన్స్‌బెర్గర్ అనే ఆయన కనుగొన్నాడు. దీనివల్ల మెదడు ఉపరితలంలోని వ్రణాల సంగతి తెలియవచ్చేది అయితే చాలా సందర్భాలలో ఇది కూడా సంతృప్తికరమైన పద్ధతి కాదని ధ్రువపడింది.

ఈ మధ్యనే ఎర్లాంజెన్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యూరో సర్జికల్ శాఖవారు మరొక కొత్త పద్ధతిని కనుగొన్నారు. పెక్కుసందర్భాలలోదీనిని ప్రయోగించి ఉపయోగకరమైనదిగా నిర్ధారణ చేశారు. అల్ట్రాసోనిక్ తరంగాలు ఒక పదార్థంనుంచి ప్రచారం చేసినప్పుడు, ఆ పదార్థంలోని లోపాలకు అవి చూడగలవనే సూత్రం ఈ పద్ధతికి ప్రాతిపదికగావుంది. ఈ తరంగాల ప్రసార ధోరణిలో చూచిన మధ్యే మార్పులనుబట్టి మెదడులోని వివిధ భాగాలు, వాని పదార్థాల స్థితిని తెలుసుకొని ఎక్కడ వ్రణంవున్నదీ తెలుసుకుంటారు.

ఈ విధంగా ఎర్లాంజెన్ విశ్వవిద్యాలయశాఖ వారు మెదడులోవుండే చిన్న చిన్న కురుపులు మొదలు పెద్ద వ్రణాలవరకు, అవి ఏ పరిస్థితిలో ఎక్కడవున్నదీ తెలుసుకొని, నిర్ధారణ చేయగలిగారు; వైద్య నిపుణులు తెలుసుకున్న దానినిబట్టి, ఈ పద్ధతిలో వున్న ప్రత్యేకత ఏమంటే, ఇది సులభమైన పద్ధతి. తక్కువ వ్యవధిలో నిర్ధారణకు రావచ్చు. రోగికి మానసికంగానూ, శారీరకంగానూ ఎలాంటి భారం, బాధఉండవు.

[యు.పి.ఎస్].

శ్రీ నెహ్రూ అస్తమయం పట్ల భారత్ సేవక్ సమాజ్ సంతాపం

బుద్వేలు, జూన్ 1

నవభారత నిర్మాత, శాంతిదూత శ్రీ నెహ్రూ నిర్యాణం బుద్వేలు గ్రామ (హైదరాబాదుజిల్లా) భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలను, గ్రామీణులను దిగ్భ్రాంతి కలిగించింది.

28వ తేదీ మధ్యాహ్నం బుద్వేలు గ్రామం నుండి మూసీనది గట్టువరకు ప్రజలు సంతాపసూచకంగా గొప్ప ఊరేగింపు చేశారు వర్తకులు, కార్మికులు, కర్షకులు, కూలీలు స్త్రీలు, పిల్లలు తండోపతండాలుగా అయలుదేరారు. వెంటనే వారివారి పనులను నిలిపివేశారు.

భారత్ సేవక్ సమాజ్ అఖిలభారత అధ్యక్షులును, భారతప్రధాని యగు శ్రీ నెహ్రూలో వెలుగుచున్న శాంతి జ్యోతి ఖండఖండాంతరాలలో శాంతి కిరణాలను ప్రసారింపజేసిందనియు, సర్వప్రపంచ సమ్మతమైన రాజనీతితో యావత్ప్రపంచాన్ని యేకరాజ్యంగా చేయాలనే ఆయనలోని ఆశాజ్యోతి ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగినదనియు ప్రజలు విషాద వదనాలతో శ్రద్ధాంజలి సమర్పించారు.

శ్రీ నెహ్రూగారు అళించిన ఆశయాలను, ఆశయాలను ఆధారం చేసుకొని ఆయన అడుగుజాడలలోనే ముందుకు నడువాలని భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలు వెల్లడించారు.

పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో రెండు నిముషాల మౌనాంజలి

రావల్పిండి, జూన్ 1

పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం నేడు ప్రారంభమైనప్పుడు స్వర్గీయ నెహ్రూ పట్ల సంతాపం వ్యక్తంచేస్తూ సభ్యులంతా నిలువబడి రెండు నిమిషాల మౌనం పాటించారు

స్పీకర్ ఫజులుల్ హక్ చౌధరి శ్రీ నెహ్రూ సేవలను గురించి సభలో ప్రస్తుతించారు.

సంతాప ప్రసంగాలెవ్వరూ చేయలేదు. తీర్మానమేమీ ఆమోదింపబడలేదు.

సమకాలీన మహావ్యక్తుల్లో నెహ్రూ ఒకరనీ, భారత స్వాతంత్ర్యానికై ఎనలేని సమరం జరిపి ఎన్నో త్యాగాలు చేశారు అని స్పీకర్ అన్నారు.

నెహ్రూ ప్రజాదరంజకుడైన నాయకుడే కాక ఉత్తమ రచయిత అనీ ఆయన రచనలు ఉద్గ్రంథాలుగా పరిగణించబడుతున్నాయనీ ఖాదిర్ అన్నాడు.

బడ్జెట్ సమావేశపు కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతిపక్ష నాయకుడు యూసఫ్ ఖట్టక్ శ్రీ నెహ్రూ భారతదేశపు మహా నాయకుడనీ భారతదేశంలోని ముస్లిమైనార్టీలకు ఆయనను మించిన హితుడు మరొకరు లేరనీ వారికాయన కావించిన సేవలు చిరస్మరణీయాలనీ అన్నారు.

చేనేత పరిశ్రమలో బ్రిటిష్ బాలికలకుశిక్షణ

బొంబాయి, జూన్ 2

చేనేత పరిశ్రమలో శిక్షణ పొందేందుకు కొంతమంది బ్రిటిష్ విద్యార్థినులు భారతదేశానికి రానున్నారు. ఈ జట్టుకు జీన్ మిట్‌చెల్ అనే 19 సంవత్సరాల వయస్సు విద్యార్థిని నాయకత్వం వహిస్తున్నది. ఆక్స్‌ఫర్డు సెయింట్ హిల్డాస్ కాలేజీలో ఆమె భూగోళశాస్త్ర విద్యార్థిని. మిగతా విద్యార్థినులు - పెన్‌రోజ్ స్మార్టు, వయస్సు 22 సంవత్సరాలు భూగోళ శాస్త్రంలో కిందటి సంవత్సరం డిగ్రీ తీసుకుని ప్రస్తుతం ఎడింబరోలో పని చేస్తున్నది; సుసాన్ మిల్లర్-వయస్సు 22 సంవత్సరాలు. పట్టభద్రురాలు-మిడిల్ సెక్స్-ట్విక్‌న్‌హామ్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నది; మెలనీ అండర్సన్-వయస్సు 21 సంవత్సరాలు ఆక్స్‌ఫర్డులో విద్యాభ్యాసంచేస్తున్నది.

జూన్ 30న బయలుదేరి వీరు బొంబాయికి వస్తారు. రెండు రోజుల తరువాత పూనాకు వెళ్తారు. ఆ తరువాత విజాపూర్ జిల్లాలో ఎనిమిది వారాలు పనిచేస్తారు.

చేనేత పరిశ్రమకు ముడివస్తువులు ఎక్కడినుంచి సప్లయి అవుతున్నయి? వస్త్రాలనూ, నమూనాలను తయారు చేసే పద్ధతులేమిటి? అనే వివరాలన్నింటినీ వీరు పరిశీలించాలనుకొంటున్నారు. నివేదికను తయారు చేయడానికి అవసరమైన డ్రాయింగ్‌లనూ, బొమ్మలనూ వీరు సేకరిస్తారు.

ఆత్మహత్య

(గోలకొండపత్రిక విలేఖరి)

యెల్లారెడ్డి, జూన్ 1

యెల్లారెడ్డిలో పడిగెల అగవ్వఅను దాదాపు 48 సంవత్సరాల వయస్సుగల స్త్రీ ఇక్కడి రాందాసు అను బావిలోపడి మే 24న మరణించినది తన మనుమడు కలరావ్యాధిచే పరలోకించిన కారణముగా బెంగపెట్టుకొని మనస్సు చెడి ఆత్మహత్య చేసికొనినట్లు తెలియుచున్నది.

శ్రీ నెహ్రూ మరణానంతరం ఢిల్లీలో ప్రజాదర్శనానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 1

స్వర్గీయ నెహ్రూ చితాభస్మ పాత్రలను ప్రత్యేక రైలులో ప్రయాగ క్షేత్రానికి తీసుకు పోవాలని నిర్ణయించబడిన తరువాత ఆ పాత్రలతో శ్రీమతి ఇందిరా గాంధి, నెహ్రూ కుటుంబపు ఇతర సభ్యులు, రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఉప రాష్ట్రపతి డా॥ జాకిర్ హుసేన్, శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి వెళ్లాలని నిర్ణయించబడింది.

అలహాబాద్ మేయర్ చితాభస్మ పాత్రల్ని స్వీకరించి పుష్పోపహారం సమర్పిస్తారు. తర్వాత వాటిని సాయుధ శకటముపై ఊరేగింపుగా త్రివేణి సంగమానికి కొంపోతారు. ప్రజాదర్శనానికై కొంత సేపు ఆ చితాభస్మ పాత్రల్ని నెహ్రూ కుటుంబపు భవనము "ఆనంద భవన్"లో ఉంచుతారు.

చితాభస్మాన్ని కొంత ఒక పాత్రలో ఉంచుకొని పంజాబు ఇరిగేషన్ మంత్రి రణవీర్‌సింగు నేటి ఉదయం చండీగఢ్‌కు వెళ్ళారు. పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ కైరాకు వాటినిస్వీకరించి పంజాబు నదిలో నిమజ్జనానికయి ఉంచి జూను 8 వరకూ ప్రజాదర్శనానికి అనుమతిస్తారు.

ప్రధాని భవనానికి, రాజఘాట్‌లో నెహ్రూ దహన క్రియలు జరిగిన ప్రదేశానికి జనప్రవాహము వస్తూనేఉంది; మే 29 న రాజఘాట్ ప్రదేశంలో ప్రారంభించబడిన గురుగ్రంథసాహెబు, రామాయణ పఠనాలు నిన్నటితో ముగిశాయి.

నెహ్రూ చితాభస్మాన్ని దేశమంతటాగల ప్రధాన నదులలో కలిపేందుకు, కార్యక్రమం అలోచించబడుతున్నది.

సింహళంలోని పవిత్ర నదుల్లో కూడా ఈచితాభస్మాన్ని తెప్పించి కలపడానికి ప్రయత్నించబడుతున్నట్లు కొలంబో నుండి వార్త చేరింది. సింహళంలోని బౌద్ధ విశ్వవిద్యాలయాల్లో ఒకటయిన విద్యాలంకార యూనివర్సిటీ ఈ అభ్యర్థనను సింహళం సాంస్కృతిక వ్యవహారాల మంత్రికి అందజేసింది. మహాబోధి సంఘము ఆధ్వర్యాన నిన్న భారత హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ బౌద్ధ భిక్షువులకు దానాదికాలు జరిపారు.

శ్రీ మద్ది పిచ్చయ్యశ్రేష్ఠి సన్మాన సంచిక ఆవిష్కరణ

(గోలకొండ పత్రిక విలేఖరి)

ఖమ్మం, జూన్ 1

ఖమ్మం పట్టణంలో శ్రీ మద్ది పిచ్చయ్యశ్రేష్ఠి షష్టిపూర్తి సన్మాన సంచిక ఆవిష్కరణోత్సవము ప్రత్యేకంగా నిర్మించబడిన పెండాలులో అతి వైభవంగా జరిగింది. శ్రీ శ్రేష్ఠి ప్రముఖ జాతీయవాది, సంఘసేవకుల సన్మానవాది. వీరు అనేక దానధర్మాలు చేశారు. దేవాలయములలో, సత్రములలో, విద్యార్థుల వసతిగృహములలో అనేక కట్టడములు చేయించారు. దైవచింతన గలిగినవారు. ధార్మికులు. ఇటీవలనే వీరి షష్టిపూర్తి మహోత్సవము జరిగింది. ఈ సందర్భమును పురస్కరించుకొని షష్టిపూర్తి సన్మానసమితివారు ఒక ప్రత్యేక సంచికను ప్రచురించారు. ఈ సంచికను ఖమ్మంపట్టణ ప్రజాసోషలిస్టు నాయకులు శ్రీ డాక్టర్ జి. ఉపేంద్రరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భముగా జరిగిన సభకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు.

సన్మాన సంచిక సంపాదకులు శ్రీ పద్మరాజురంగారావు కృతజ్ఞతలు తెలిపారు.

కల్వకుర్తి గృహ నిర్మాణ సహకార సంఘం

కల్వకుర్తి, జూన్ 1

కల్వకుర్తి గృహనిర్మాణ సహకార సంఘము (సుభాస్‌నగర్), మరియు శ్రీ నివాస్‌పార్కునకు శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి (ప్రాంతీయ జాయింట్ రిజిస్ట్రారు సహకార సంఘములు కర్నూలు) చే వేదోక్తంగా శంకుస్థాపన చేయబడినది.

పంచాతాత్ సమితి ప్రెసిడెంట్ శ్రీ డి. గోపాల్‌రెడ్డి అధ్యక్షతన సహకారవేత్తల సమావేశము జరుపబడినది. ఇందు స్థానిక అధికారులు మరి శ్రీ జి సుబ్రహ్మణ్యం పాల్గొనిరి. శ్రీ పెటారెడ్డి కార్యదర్శి నివేదికను చదివి వినిపించిరి.

ప్రాంతీయ సహకార సంఘముల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి సంఘములకు తగిన సహాయముచేసి పురోభివృద్ధికి తోడ్పడగలమని కూడ తెలియపరిచిరి.

శ్రీ మందరాంరెడ్డి ప్రధానోపాధ్యాయులు శ్రీ రఘుపతిరావు (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు, తహశీలుదారులు కూడా ఉపన్యసించిరి.

శ్రీ జంగారెడ్డి వందన సమర్పణ పిదప "జనగణమన" ప్రార్థనతో సభ ముగిసినది.

మద్రాసులో కెనెడి స్టాంపు ఉత్సవం వాయిదా

మద్రాసు, జూన్ 1

భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దివంగతులయిన కారణముగా మద్రాసులో శుక్రవారం జరుగవలసిన అమెరికా మాజీ ప్రెసిడెంటు స్వర్గీయ కెనెడీ స్మారకతపాలా బిళ్ళల విడుదల ఉత్సవం వాయిదా వేయబడినట్లు ఈఉత్సవ తలపెట్టిన సంఘాల ప్రతినిధొకరు నేడు తెలియజేశారు. భారతదేశంలో శ్రీ నెహ్రూ మరణ సంతాపకాలం [12రోజులు] అనంతరం ఈ ఉత్సవం తిరిగి యెప్పుడు జరిగేదీ తెలియజేయబడుతుంది.

డెహ్రాడూన్ ఆస్పత్రికి 25 వేల పౌన్లు

ఆక్స్‌ఫర్డు విద్యార్థుల బహూకరణ

డెహ్రాడూన్, జూన్ 1

డెహ్రాడూన్‌లోని రైడర్-వెల్చెర్ సంస్థ తాలూకు ఆస్పత్రికోసం ఆక్స్‌ఫర్డు విద్యార్థులు సేకరించినపౌ25.000 లకు ఒక చెక్కును ఆక్స్‌ఫర్డు జామ బాధితుల సంఘానికి బ్రిటన్ విద్యాశాఖమంత్రి సర్ ఎడ్వర్డుబాయిల్ అందజేసినారు. విరాళాన్ని సేకరించినందుకు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయం విద్యాశాఖను మంత్రి ప్రశంసించినారు. డెహ్రాడూన్ ఆస్పత్రికి పౌ 7,000లు ఇస్తానన్నది ఆక్స్‌ఫామి భవన నిర్మాణము ఖర్చులో సగం భారత ప్రభుత్వము ఇస్తుంది.

ఈ ఆస్పత్రికి విరాళముగా బ్రిటనులోఒకొక్క పాఠశాల పౌ80-90లు సేకరిస్తుందని మొదట అనుకున్నారు. కానీ ఒక పాఠశాల పౌ 700లు సేకరించినది. మిగతా పాఠశాలలు పౌ400-500లు చొప్పున విరాళంగా సేకరించినవి.

ఈ విరాళంలో అధికభాగం రెఫ్రిజిరేటర్ కృషి ఫలితంగా వసూలైనది. ఆర్బర్ వయస్సు 28 సంవత్సరాలు. ఆక్స్‌ఫర్డు బ్రసినోస్ కాలేజీలో విద్యాశిక్షణ పొందుతున్నాడు. 880 పాఠశాలల్లో 5,00 000 మంది విద్యార్థులలో ప్రచారంచేసి ఈ విరాళం సేకరించామన్నాడు.

జాతీయ రక్షణనిధికి భూరివిరాళాన్ని ఇచ్చిన ఒక గ్రామస్తునితో కీ. శే. నెహ్రూ మాట్లాడినప్పటి చిత్రం.



రెండు కీబోర్డులు కలిగి ఉండే ఈ టైపురైటరు శాస్త్రజ్ఞులకు ఉద్దేశించబడినది- బ్రిటన్‌లో ఇది తయారయినది. ఒక కీబోర్డులో మామూలు టైపు ఒకవంక చేస్తూనే, మరో కీబోర్డులో గణిత, శాస్త్రీయ గుర్తుల్ని టైపుచేయడానికి ఇందులో వీలుంటుంది.

లావోస్ ప్రధాని వామపక్ష నాయకుని నిరసన

హాంగ్ కాంగ్, జూన్ 1

మిత్రమ మంత్రివర్గంలో కమ్యూనిస్టు అనుకూల నియోలావో పాత్రిత్ పార్టీవారిని చేర్చుకోనందుకు తీవ్ర నిరసనను తెలియబరుస్తూ తటస్థపక్ష ప్రధాని సౌవన్న ఫౌమాకు లావోస్ వామపక్ష నాయకుడు పిన్స్ సౌఫన్నవాంగ్ ఒక కేబుల్ పంపాడు.

మునుపు పిన్స్ సౌఫన్నవాంగ్ నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల శాఖను, ఇదివరలో ఫౌమీవాంగ్ విచిత్ నిర్వహించిన సమాచార శాఖను ఇతరులకు ఇస్తూ నూతన నియామకాలు జరిగిన తర్వాత ఈ నిరసన పంపబడింది.

నియోలావో హక్సత్ పార్టీని మిశ్రమ ప్రభుత్వం నుండి తొలగించడం జురిచ్ ఒప్పందానికి, జార్స్ మైదానపు ఒప్పందానికి విరుద్ధమని కూడా పేర్కొన బడింది.

సిద్దిపేటలో శంకర జయంతి

సిద్దిపేట, జూన్ 1

సిద్దిపేటలో సహజానందగిరి శాస్త్రి సమాజం వారిచేత గీతాభవనమునందు ఇటీవల శంకరజయంతి ఉత్సవము జరుపబడినది. గీతాపారాయణ, శంకరాచార్యులపూజ మొదలగ